


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 20 ఆగస్టు 2025 పేజీలు 10


## డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కృషి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ప్రకాష్ నగర్ లో డ్రైనేజీ పొంగిపొర్లి ఇళ్ళ లోకి నీరు చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్య నారాయణ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి దీనికి శాశ్వత పరిష్కారం చూసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రస్తుతం తాత్కాలిక ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు... ఈ కార్య క్రమంలో వాటర్ వర్క్స్, ఇంజనీరింగ్, జిహెచ్ఎంసి కాలనీవాసులు పాల్గొన్నారు.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచి ప్రశాంత వాతావరణంలో

# గణేష్ ఉత్సవాలు జరిగేలా చూడాలి

- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిబద్ధతతో కలిసి పనిచేయాలి
- శాంతిభద్రతలు-ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసులు కృషి చేయాలి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచి ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరిగేలా చూడాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొననం ప్రభాకర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎం.సి.హెచ్.ఆర్.డి.లో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు-2025 సన్నాహాక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో ఒక పెద్ద వేదికగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టనున్న పనుల ఏర్పాట్లు పక్కాగా, వేగవంతంగా జరగాలను అధికారులకు తగిన దిశానిర్దేశం చేశారు. మిగతా 2లో




# రాజీవ్ గాంధీనగర్‌లో అక్రమ నిర్మాణాలు



- నోటీసుల పేరుతో వసూళ్లు
- సంతోష్, ప్రతాప్ సింగ్‌ల చేతివాటం
- వసూళ్లలో ఆరితేరిన టీపీఎస్
- ఇష్టారాజ్య వసూళ్లతో చర్యలకు మంగళం
- కుర్చీనుండి కదలని కమిషనర్ సాబేర్ అలీ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 (మేజర్ న్యూస్): నిజాంపేట్ కార్పొరేషన్ లో అక్రమ నిర్మాణాలు యదేచ్చగా సాగుతుండగా అడ్డుకోవాల్సిన అధికారులు వసూళ్లలో మునిగితేలారు. బాచుపల్లి పరిధి రాజీవ్ గాంధీ నగర్ లో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఒక్క నిర్మాణం కూడా నిబంధనలకు లోబడి నిర్మాణం జరగడం లేదు. ఇక సెట్ బ్యాక్ ల ఊసెత్తకపోవడమే మంచిదని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు.

**నోటీసుల పేరుతో వసూళ్లు**

బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాలను మొదట్లోనే అడ్డుకోవాల్సిన అధికారులు దగ్గరుండి అక్రమ నిర్మాణాల లను ప్రోత్సహిస్తున్నారు. మిగతా 2లో



# ఎమ్మెల్యే బస్తీ పర్యటన..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వర్షాల వల్ల లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ఎలాంటి ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు రాంనగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ బస్తీ బస్తీలో మంగళవారం ఎమ్మెల్యే ముఠాగోపాల్ వాటర్ వర్క్స్ జిఎం శ్రీధర్ రెడ్డి, డీజీఎం మోహన్ రాజ్ ,జిహెచ్ఎంసి డి ఈ గీత తదితర అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. శ్రీరామ్ నగర్ బస్తీలో వరద నీరు తొలగింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

# విజయవంతంగా ముగిసిన తెలంగాణ రోలర్ స్కేటింగ్

- ఇన్‌లైన్ హాకీ ఇండిపెండెన్స్ కప్
- ముగింపు సభలో పాల్గొని విజేతలకు మెడల్స్ అందజేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి
- టోర్నమెంట్ ఆర్గనైజర్ టంగుటూరి నాగరాజును అభినందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం స్కేటింగ్ రింగ్‌లో మొదటి తెలంగాణ రోలర్ స్కేటింగ్ అండ్ ఇన్‌లైన్ హాకీ ఇండిపెండెన్స్ కప్ విజయవంతంగా జరిగింది. ఎంతో ఉత్సాహభరితంగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిధిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించి, విజేతలకు మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటగాళ్లలో ఉన్న ప్రతిభను ప్రశంసిస్తు భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మెరుగైన విజయాలు సాధించాలని సూచించారు. వనస్థలిపురం స్కేటింగ్ రింగ్‌ను ఇండోర్ రింగ్‌గా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని, అన్ని సదుపాయలు కల్పించే ందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. పిల్లలు, యువతకు ఉపయోగపడే విధంగా నూతన గ్రౌండ్ అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమ ఆర్గనైజింగ్ చైర్మన్ టంగుటూరి నాగరాజు, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఈవెంట్‌కు సహకరించిన స్పాన్సర్ జక్కిడి రఘువీర్‌రెడ్డిని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలంపక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ జనరల్‌సెక్రటరీ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ జనరల్‌సెక్రటరీ మనోమర్, గడ్డి అన్నారం మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ టంగుటూరి నాగరాజు, ఎల్బీనగర్ నియోజకవర్గం బారాస నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి, ఈవెంట్ అఫీషియల్స్ శ్రీను, అజయ్, అబుద్ ఖురేషి, సత్యం, అభిలాష్, నాగరాజు, రాజు, ముస్తఫా, ఆహ్మద్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# ఆటోల పర్మిట్‌లలో కోట్ల కుంభకోణం

**- అడ్డుకోకపోతే మరింత పెరిగే ప్రమాదం - దీనిపై సిబిసిఐడి విచారణ చేయించాలి - మహముద్ హుస్సేన్ మక్కి డిమాండ్**



చార్మినార్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం జి ఓ నెంబర్ 263 ప్రకారం పేద ఆటో డ్రైవర్ల కోసం ఎల్ పి జి, సి ఎన్ జి, ఆటో పర్మిట్ లకు అనుమతించగా ఆటో షో రూమ్ ల యజమానులు, ఫైనాన్సర్ లు కుమ్మక్కై అందిన కాడికి దోచుకుంటున్నారని, ఈ వ్యవహారంపై సీబీసీఐడీ విచారణ చేయించాలని సిటీ ఆటో మోటర్ క్యాబ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ, త్రీ వీలర్స్ ఆటో డ్రైవర్స్ యూనియన్, ల అధ్యక్షుడు మహమూద్ హుస్సేన్ మక్కి డిమాండ్ చేశారు. ఇప్పటికే వీటిలో రూ.10 కోట్ల మేర కుంభకోణం జరిగిందని వీటిపై విచారణ చేయించకపోతే అది వందకోట్లకు చేరుకొనే ప్రమాదముందన్నారు. మంగళవారంనాడు ఆయన మీడియా తో మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కోసం ఎల్ పి జి, సి ఎన్ జి, ఆటో ల విక్రయాలలోఆటో షో రూమ్ ల యజమానులు, ఫైనాన్సర్ లు కుమ్మకు అయి ఇప్పటి వరకు జరిగిన విక్రయాలలో పది కోట్ల కుంభకోణం జరిగిందని, ఆటో ధర రెండు లక్ష ల యాభై వేలు ఉంటే రెండు లక్ష ల ఏనుభై వేలు, మూడు లక్షలకు విక్రస్తున్నరన్నారు, ఈ కుంభకోణం పై తమ యూనియన్ ల తరపున, ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి,చీఫ్ సెక్రటరీ,రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రాన్స్ పోర్ట్ కమిషనర్,ట్రాన్స్ పోర్ట్ జాయింట్ కమిషనర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, హైదరాబాద్ కలెక్టర్, లకు ఫిర్యాదు చేశామన్నారు,ఆటోల కుంభకోణం పై గత నెలలో తమ రెండు యూనియన్ ల తరపున పత్రికల ముఖంగా ప్రభుత్వం ను ఆటో విక్రయల కుంభకోణం పై విచారణ చేసి భాద్యుల పై చర్యలు తీసుకోవాలని కొరమన్నారు,తెలంగాణ ప్రభుత్వం, రవాణా శాఖ అధికారులువెంటనే స్పందించి ఆటో విక్రయల కుంభకోణం పై విచారణ చేసి భాద్యులైన అధికారులు, ఆటో షోరూమ్, ఫైనాన్సర్స్, పై చర్యలు తీసుకోని పేద ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలనీ, ఆటో విక్రయల కుంభకోణం పై తెలంగాణ ప్రభుత్వం సి బి సి ఐ డి, తో విచారణ చేయించాలని లేనిచో ఆటో డ్రైవర్ ల సంఘాల తరపున హై కోర్టు ను ఆశ్రయిస్తామని, హెచ్చరించారు, ఓఆర్ఆర్ పరిధిలోకి రానివారు సైతం తమ చిరునామాలు మార్చుకొని ఓఆర్ఆర్ పరిధిలో ఆటోలు కొనుగోలు చేస్తున్నారని, ఇలాంటి కొనుగోలును ప్రోత్సహిస్తూ ఆటో ఫైనాన్షియర్లు, ఆటో షోరూమ్ డీలర్లు, బ్రోకర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు.

# రాజీవ్ గాంధీనగర్‌లో అక్రమ నిర్మాణాలు





**మొదటిపేజీ తరువాయి...** రెండు అంతస్తుల నిర్మాణం దాటగానే అక్రమ నిర్మాణాలు అంటూ దగ్గరుండి సెక్షన్ చైన్మెన్ సంతోష్, టిపిఎస్ సూపర్ వైజర్, సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్ సింగ్ ఇద్దరు కలిసి ఒక్కో నిర్మాణం వద్ద 50 వేల నుండి లక్ష వరకు వసూళ్లు చేసినట్లు స్పష్టమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగానే రెండో దఫా నోటీసులు ఇచ్చినా కూడా కనీసం ఒక్క నిర్మాణం పైన చర్యలు చేపట్టలేదు..

మేమున్నామంటూ అ భయహస్తం

నోటిసుల పేరుతో రంగంలోకి దిగుతున్న టౌన్ ప్లానింగ్ అవినీతి అధికారులు తాయిలాలు పుచ్చుకొని అక్రమ నిర్మాణాలకు అభయహస్తం ఇస్తున్నారు. అధికార పార్టీ వారిని చూసుకోండి మమ్మల్ని ఎలాగూ చూస్తున్నారు కదా అధికార పార్టీ నేతలను ప్రసన్నం చేసుకుంటే చాలు ప్రతిపక్షాలు, మీడియా గీడియ నై జాన్తా అంటూ చెప్పుకొస్తున్నట్లు తెలుస్తుంది. ఇక వసూళ్లలో సిహ భాగం టీపీఎస్ మేడం కు అందిస్తూ తమ పై ఎలాంటి ప్రభావం పడకుండా చూసుకుంటున్నట్లు వినికిడి. అంతేకాకుండా కమిషనర్ సాబేర్ అలీ తమపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా దీవెనలు ఉంచేలా ఇరువురు మేడం టీపీ ఎస్ ద్వారా విన్నపాలు చేస్తూ తమ పాపాలు బయట పొక్కకుండా చర్యలు తీసుకోకుండా జాగ్రత్తపడుతున్నారు. ఫలితంగా నిజాంపేట్ కార్పొరేషన్ లో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి.





# సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వే

**సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీకి వినతి**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి అంబేద్కర్ కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సమస్యల సర్వే నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యల పరిష్కారం కొరకు మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీకి స్థానిక సిఐటియు నాయకత్వం వినతిపత్రం ఇచ్చారు. కమిషనర్ సాబేర్ అలీ సమస్యల పరిష్కారం కొరకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాచుపల్లి 18, 19 డివిజన్స్ అంబేద్కర్ కాలనీ వాసులకు కేటాయించిన స్మశాన వాటిక కబ్జాకు గురి అవుతుందని, వెంటనే కబ్జా నుంచి స్మశాన వాటికను పరిరక్షించి, స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి గేటును ఏర్పాటు చేయాలని కోరారు. స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలైన విద్యుత్తు సరఫరా, లైట్లు, మంచినీరు, బోరు ఏర్పాటు చేసి స్నానపు గదులు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అంత్యక్రియలు నిర్వహించుటకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కాలనీలోని పబ్లిక్ బోర్ మోటారు గత నెల రోజులుగా పనిచేయ టంలేదని, స్థానిక ప్రజానీకం నీటి సరఫరా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, కాలనీలో కరెంట్ పోల్స్ 224, 225, 226 ఉన్న గల్లీలో సిసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. రేణుక ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు అస్తవ్యస్తంగా తయారయ్యి ప్రజలు తిరగటానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని, గతంలో ఈ రోడ్డు శాంక్షన్ అయ్యి, శంకుస్థాపన చేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించలేదన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం కొరకు బడ్జెట్ కేటాయించి వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐటీయూ నాయకులు నీరుడి యాదయ్య, కర్రె నవీన్, కే ఆంజనేయులు, బైండ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచి ప్రశాంత వాతావరణంలో**

# గణేష్ ఉత్సవాలు జరిగేలా చూడాలి




**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఆయన శాఖలవారిగా పనులపై సమీక్షించారు. గత సంవత్సరంకంటే ఘనంగా వేడుకలు నిర్వహిం చేందుకు ప్రభుత్వ అన్ని విధాలుగా సహకారం అందిస్తుం దన్నారు. వేడుకలు సజావుగా జరిపేందుకు ముందస్తు ప్రణాళికతో ఏక్కడకూడా ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రాష్ట్ర మంతటా వర్షాలు అధికంగా కురుస్తున్నందున యువత గణేష్ విగ్రహాలను వాహనాలద్వారా తీసుకువెళ్ళే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలంటూ తగిన అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తుందని, బల్దియాద్వారా రోడ్లు, వీధిలైట్లు,చెరువులు,కుంట్లో నీళ్లు నింపటం,పారిశుద్య పనులు, మొబైల్ టాయిలెట్లు తదితర పనులు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర మంత్రి అన్నారు. ప్రధానంగా ఖైరతాబాద్,బాలాపూర్ వినాయక విగ్రహాలు అతి పెద్దవిగా ఉండడంతో విగ్రహల ఏర్పాటు,నిమజ్జన కార్య క్రమంలో ఏలాంటి ఇబ్బందులు,సంఘటనలు జరుగకుండా ముందస్తు ప్రణాళికలతో కార్యక్రమాలు నిర్వహించుకోవాలని,పర్యావరణ పరిర క్షణలో భాగంగా మట్టి విగ్రహాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండపాల ఏర్పాటు సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌పై ప్రత్యేక దృష్టిని ఉంచాలని రాష్ట్ర మంత్రి సూచించారు. విద్యుత్‌వల్ల జరిగే నష్టాలపై కరపత్రాలను,గోడ పత్రికలను ప్రతి మండ పాల నిర్వాహకులకు అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతోకల్సి పనిచేయాలని,గణేష్ ఉత్సవాలు విజయవంతం కావడానికి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు,సభ్యులు,నగర ప్రజలు భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర రోడ్డు ,రవాణా శాఖద్వారా గణేష్ ఉత్సవాలకు అదనంగా 600 బస్సులను నడపనున్నట్లు,గణేష్ ఉత్సవాల్లో మహిళా భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఆ దిశగా తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మండపాలవద్ద పోలీసులు,విద్యుత్, బల్దియా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే నివృత్తిచేసేవిధంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం రోజు చెరువులవద్ద,కుంటలవద్ద క్రేన్ల ఏర్పాటుతోపాటు గజ ఈతగాళ్లనుకూడ అందుబాటులో ఉంచి, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. నగర మేయర్ విజయలక్ష్మి ప్రసంగిస్తూ గణేష్ ఉత్సవాల నిర్వహణలో బల్దియాది కీలక పాత్ర ఉంటుందని, దీని పరిధిలో చేపట్టే పనులను పర్యవేక్షిస్తూ, లోటుపాట్లను సమీక్షించుకుంటూ గత ఏడాదికంటే వైభవంగా వేడుకలు జరిగేలా చూస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకుగాని,కమీషనర్‌కుగాని తెలియజేయాలన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గణేష్ ఉత్సవాల్లో అన్ని మండపాల వద్ద ముందస్తు పర్యవేక్షణ చేపట్టడం, మెడికల్ క్యాంపుల నిర్వహణ,అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచడం,అధికారులతో తరచుగా సమావేశాలు నిర్వహించడం,పనుల పర్యవేక్షణ, సమ న్వయంతో కల్సి పనిచేసేలా తగిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లాల కలెక్టర్లు తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనిన మండపాలకు జియో ట్యాగింగ్,నిరంతరర పర్యవేక్షణ,రూట్స్,పోలీసు బందోబస్తును చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర డి.జి.పి. జితేందర్ పేర్కొన్నారు. అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో 19 ఫైర్ ఇంజన్లు,బోట్స్, ఆ00 మంది సిబ్బంది విధులు నిర్వహించడం జరుగుతుందని, మండపాల్లో అగ్ని ప్రమాదాలు జరుగకుండ మండపాల నిర్వాహకులకు తగిన అవగాహన కల్పించడం జరుగుందని ఫైర్ అధికారులు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు చేపట్టడంతోపాటు అంబులెన్సులనుఅ ందుబాటులో ఉంచడం జరుగుతుందని,అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందేలా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులు పేర్కొన్నారు. హెచ్.ఎం.డి.ఏ. ఆధ్వర్యంలో లక్ష మట్టి విగ్రహాలను అందజేయడం జరుగుతుందని,34 పాయింట్లవద్ద నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందనికమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యలో హుస్సేన్‌సాగర్‌లో బోట్స్ ఏర్పాటుచేసి,వచ్చే భక్తులకు నిరంతరం సేవలు అందించడం జరుగుతుందని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో డి.జి.పి. డా. జితేందర్,పర్యావరణ అటవి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నదీమ్ అహ్మద్, అడిషనల్ డి.జి.పి. మహేష్ భగవత్,సి.పి.లు సి.వి. ఆనంద్,సుధీర్‌బాబు,అవినాష్ మొహంతి,,అడిషనల్ సి.వి. విక్రమ్‌సింగ్ మాన్, ,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,హెచ్.ఎం.డి.ఏ కమీషర్ సర్ఫరాజ్ అహ్మద్,సి.ఎం.డి.ముష్రాఫ్ అలీ, తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు హరికృష్ణ, జిల్లా కలెక్టర్లు హరిచందన దాసరి, నారాయణరెడ్డి,మనుచౌదరితోపాటు వివిధ శాఖల అధికార,సిబ్బంది, వివిధ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజించాలి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పర్యావరణమును కాపా డేందుకు మట్టి వినాయకులను పూజించాలని తెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోపరాజు రవి కోరారు.వెలు ఖర్చుపవట్టి పండుగ చేసుకొని కాలుష్యాన్ని కొనితెచ్చుకోవడం ఎందుకని?! – ఆయన ప్రశ్నించారు.ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ తో చేసిన విగ్రహాలు కాకుండా మట్టి వినాయకులను పూజకు వినియోగించాలని కోరారు.మానవ మనుగడ కొనసాగాలంటే పర్యావరణాన్ని కాపాసుకోవాలని కోరారు.నీటిలో సులభంగా కరిగిపోయే మట్టి విగ్రహాలనే ఇంట్లో పూజకు కాలనీలో పూజకు వాడాలని గోపరాజు రవి కోరారు.సంప్రదాయంలో కూడా వినాయక మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని ఉందని ఆయన అన్నారు.

# ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈడబ్ల్యూ ఎస్ కమిషన్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టె%శీ%గారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద 36 గంటల ధర్నా కార్యక్రమములో పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి డిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలోనీ పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందించాలనీ డిమాండ్ చేశారు. అంతేకాదు సివిల్ సర్వీసులలో ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు వయస్సు 32 నుండి 36 కు పెంచాలని శ్రీధర్ రెడ్డి కోరారు. ఓసి సామాజిక ఉన్న పేద వారి కోసం ఈ డబ్ల్యూ ఎస్ కార్పొరేషన్ కమిషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చర్ల రామకృష్ణా రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, బేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి ఇతర జిల్లాల నుండి రెడ్డి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సైబర్ క్రైమ్ బారిన పడిన యువకుడు

## –99 వెయిలు మాయం.. కేసు నమోదు

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. యాప్ డౌన్‌లోడ్ చేస్తున్న క్రమంలో వచ్చిన ఓటీపిని ఉపయోగించి 99 వెయిల మాయం చేసిన సైబర్ క్రైం ఘటన బోరబండ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సీహెచ్ అన్వేష్ అను యువకుడు టీ.అంజయ్యనగర్‌లో నివాసం ఉంటు హైడ్రాలో ఔట్ సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. తన అవసరం మేరకు యోనో యాప్ డౌన్‌లోడ్ చేస్తున్న క్రమంలో వచ్చిన ఓటీపిని ఉపయోగించి నిందుతులు ఒక్క సారి 49 అనంతరం 50 వెయిల రూపాయలు లాగేసుకున్నారు. తన అకౌంట్‌లోంచి 99 వెయిలు మాయం అయ్యాఅని మెసెజ్ ద్వార తెలుసుకున్న అన్వేష్ వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వడంతో పాటు బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



అభినందన: తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ను ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని అభినందించారు బీ ఆర్ ఎస్ నేతలు కే.రామ్మూర్తి ముదిరాజ్ లల్లూ కే.రోహిత్ రాజ్! – ముషీరాబాద్ మేజర్ న్యూస్

## "గం గం గణపతి నీతోనే సోపతి"



ముషీరాబాద్, మేజర్‌న్యూస్ ః వినాయక చవితి సందర్భంగా సంజయ్ ఇందారం గాయకుడు,సమాజసేవకులు ఆధ్వర్యంలో "గం గం గణపతి..నీ తోనే సోపతి" పాటను విడుదల చేసారు. ఈ పాటను పింగళి శశికుమార్ శర్మ రచించారు.పూర్ణచందర్ బైరి సంగీతం అందించారు. ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరిగేలా ఈ పాట ఉంటుందని సంజయ్ ఇందారం తెలిపారు.

# 'వంగీపురం'కు సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః వంగీపురం శరణ్ కుమార్‌ను ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమం తెలంగాణ స్త్రీ సేవా సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలోజరిగింది. పలకలపై పురాణచిత్రాలు చెక్కే శిల్పిగా వంగీపురం కీర్తి పొందారు. డా.బ్రాహ్మణపల్లి జయరాములు, పొత్తూరి సుబ్బారావు, జయలక్ష్మి(సాహితీకిరణం సంపాకులు),,డా.భవాని, విశాలక్ష్మి –అతిథులుగా హాజరయ్యారు. డా.గురజాడ శోభాపేరిందేవి సంస్థ అధ్యక్షురాలు, డా.హేమలత కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. గంటి లాస్యప్రీతి నృత్యప్రదర్శన అలరించింది.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
O.S.No. 646of 2025
Between:
Burugula Suman and others ...Plaintiffs
And
The Tahsildar/MRO, Balapur Mandal, Balapur, R.R.District and others …Defendants
To
All Concerned
Please take notice that, the above suit filed by the Plaintiffs is seeking relief for Declaration to Declare the Plaintiffsare the legal heirof Late.Burugula Prabhakar Reddyin respect of his Estate/ Property/ suit schedule propertyi.e.Plot No. 252, in Sy. No.'s 118 and 119, admeasuring 173 Sq. yards or 144.64 Sq. meters situated at other area of Almasguda Village, erstwhile Saroornagar Revenue Mandal, now Balapur Mandal, Ranga Reddy District, under Almasguda Grampanchayat which is bounded by, North: Plot No. 251, South: Plot No. 253, East: Road, West: Neighbour's Landand the above matter is posted to18-09-2025 for appearance of the person/s who is/are concerned with the Plaintiffs (or) Late.Burugula Prabhakar Reddy (or) Plot No. 252 as stated Supra,and are directed to appear by personal or through his/her/their advocate/s on 18-09-2025at 10.30 A.M. in the above suit before the HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR, otherwise the matter will be decide on merits.
(By the Order of the Court)
Sri K. Naga Prasad,
Advocates and Associates
O/o. Plot No. 7N/P,Road No.2, Sowbhagyapuram Colony, Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT : AT RAJENDRANAGAR
O.S.No. 410 of 2025
Between :
Grandhi Malleshwari & others ..Plaintiffs
And
ICICI Bank Ltd. & others ..Defendants
To
All concerned
Take notice that the plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs of the deceased Sri Grandhi Chandra Shekar S/o.G.Venkateshwarulu who died on 30-03-2025. The above suit is posted to 25-8-2025. If any person or persons are having any objection in respect of the claim made by the plaintiff may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.
// BY ORDER OF THE COURT //
G.USHA RANI,
Advocate,
O/o.Flat No.G-8, CSR Estates, Plot No.42, HUDA Complex, Saroornagar, R.R.District - 35
Ph. 9848665740
Counsel for the Plaintiffs

# ఉప్పుగూడలోని వినాయకనగర్ కాలనీ మధ్యచెత్తను తరలించే ఆటోల పార్కింగ్‌ను తొలగించాలంటూ బల్దియా కమిషనర్‌కు వినతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చాంద్రాయణ్‌గుట్ట ఉప్పుగూడలోని వినాయకనగర్ కాలనీలోగల ఏల్లంబావి ఖాళీ స్థలం మధ్యలోఉన్న చెత్తను తరలించే ఆటోల పార్కింగ్‌ను తొలగించాలంటూ ఛత్రపతి శివాజీ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.శివకుమార్,ప్రధాన కార్యదర్శి జి. కిశోర్‌కుమార్,కోశాధికారి వనం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి. కృష్ణ,టి. నరహరిలు,ప్రత్యేకంగా బల్దియా కమీషనర్‌కు,నగర పోలీస్ కమీషనర్‌కు,బల్దియా చార్మినార్ జోనల్ కమీషనర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ ఖాళీ స్థలంలో విజయలక్ష్మి అనే మహిళ చెత్తను తరలించే ఆటోలను పార్కింగ్ చేయడంవల్ల,ఈగలు,దోమలు వృద్ధి చెందడమేగాక, వీపరీతమైన దుర్వాసన వ్యాపిస్తుందని, దీనివల్ల కాలనీవాసులు తరచుగా రోగాల బారిన పడుతున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. కాలనీవాసులు ఏదైన శుభకార్యాలు చేయాలన్న,పార్కింగ్ చేసిన చెత్త ఆటోలనుంచి వచ్చే దుర్వాసనను భరించ లేకపోతున్నారని,కాలనీవాసుల ఇళ్ళమధ్య చెత్తను తరలించే ఆటోలను పార్కింగ్ చేయడంవల్ల, కాలనీవాసులు నిత్యం పడరానిపాట్లు పడుతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చెత్తను తరలించే ఆటోలను కాలనీవాసుల ఇళ్ళనుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు తగిన చర్యలు తీసుకుని,కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని వారు వినతిపత్రంలో బల్దియా,పోలీసు అధికారులను వారు కోరారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: RAJENDRA NAGAR RANGA REDDY DISTRICT
O.S. No. 417 of 2025
Between: -
Rupa Devi Butti & others ...Plaintiffs
A N D
1. The Tahsildar, Shamshabad Mandal,
2. To all Concerned. ...Defendants
The above-named Plaintiffs filed the above suit for the relief of Declaration, declaring that Plaintiffs are the only legal heirs of Late Masku Jaswanth Kumar, S/o. Masku Chennaiah, in respect of the Suit Schedule Property i.e., All that the House bearing No. 21-26/8/A/1, Plot No. 08, admeasuring Ac. 100 Sq. Yards, Dimension of 30' X 30', in Sy. No. 609, 610, 615/4, 689, 746, 747, 750 to 753 & 766 of New Shamshabad Extension, Situated at Shamshabad Village and Mandal, Ranga Reddy District. If anybody has got any objection of claim of the above Suit Schedule Property may appear before the Honorable court on 29-08-2025 at 10:30 AM either by a person or through pleader (or) else the matter will be decided according to law.
// BY ORDER OF THE COURT //
Sd/-
AVVARU CHETAN KUMAR,
P. BHARATH CHANDRA,
Advocates, Office at Green Hills Colony, Kothapet, Ranga Reddy District,
Cell No: 8125595891.

NOTICE
IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
0.S NO. 3179 OF 2025
BETWEEN:
Totapally Maheshwari & others ....Plaintiffs
AND
The Mandal Revenue office and All concerned ....defendants
To
The Mandal Revenue office, Musheerabad mandal, Hyderabad district. 500020.
2.All concern ... Defendants
Please take notice that the above named petitioner has filed the above said petition for "SUIT FOR DECLARATION AS LEGAL HEIRS". The said O.S is posted to 10-09-2025 for the purpose of your appearance in the matter. Hence you are hereby requested to appear in person on 10.09.2025 at 10.30 A.M. before the above said court, otherwise the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
R.K ASSOCIATES
B. GANGADHAR RAO
NOUSHEEN FATHIMA
ADVOCATES
0/0:# 1-8-855/4/1, NALLAKUNTA, SRI RAM
HYDERABAD, 500044.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. No. 3288 OF 2025
BETWEEN:
Sulochana Ponnapula & another ...Plaintiffs
AND
The Thasildar. MUsheerabad Mandal
All concerned ...Defendants
To
All concerned (Defendant No.2).
Take notice that the plaihtiffs herein (1) Sulochana Pormapula , W/o Late P.S.Parthasarathy (2) Karthik Sanjay Ponnapula, S/o Late, P.S.F'arthasarathy both R/o 1,3-1030/A/1004, Alpine towers, Kavadiguda, Secunderabad, Hyderabad have filed the above suit for Declaration to declare them as legal heirs and successors of late PS.Parthasarathi.
That, the above tase is posted on 11-09-2025 for objections if any As such if any person or persons have any objection then they may approach the Hon'ble court and put forth their objection if any on the above referred date at 10:30 A.M, before the Hon'ble court failing which order will be passed basing on the available record.
(BY THE ORDER OF THE COURT)
N.M.KRISHNAIAH, K.PRAMOD,
RAJESH K SHIRSAGAR
BHAGATH
Advocates,
Flat.No.209, Sylvan Shelter Apartments, Gaddiyanaram, Mythrinagar, Dilsukhnagar, Hyderabad, Ph.No. 9948292004

## జాతీయ పాఠ్యాంశాన్ని డిజిటల్ చేయడానికి యూఎడ్యుకేట్‌తో ఎన్సీఈఆర్టీ అవగాహన ఒప్పందం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశం డిజిటల్ విద్యా భవిష్యత్తును రూపకల్పన చేసే ఒక మైలురాయిగా, జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎన్ సీ ఈఆర్టీ) తన మొత్తం పాఠ్యాంశాన్ని సృజనాత్మకమైన క్యాట్‌బుక్ రూపంలో డిజిటల్ చేయడానికి యూఎడ్యుకేట్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం జాతీయ విద్యా విధానం 2020 మరియు డిజిటల్ ఇండియా మిషన్ దూరదృష్టి లక్ష్యాలకు అనుగుణంగా, విద్యను మరింత సమగ్రమైనదిగా, అందరికీ అందుబాటులో ఉండేలా మరియు సాంకేతికత ఆధారంగా మార్చే ఒక కీలకమైన మలుపును సూచిస్తుందని యూఎడ్యుకేట్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శరత్ కకుమాను,జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి కార్యదర్శి అమన్ శర్మ అన్నారు. భారత విద్యను పునరాలోచించాలనే తమ ప్రయాణంలో ఈ అవగాహన ఒప్పందం ఒక కీలక మలుపును సూచిస్తోందన్నారు. తరగతి గదుల భవిష్యత్తును రూపుదిద్దడంలో జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ అంశాలలో భాగస్వామ్యం చేయడం నిజమైన గౌరవంగా భావిస్తున్నామన్నారు. క్యాట్‌బుక్ ద్వారా ఉపాధ్యాయులను శక్తివంతం చేస్తామని, విద్యార్థులను ప్రేరేపిస్తాము, అలాగే విద్యను ఇంతకుముందెన్నడూ లేనంత పరస్పర చర్యలతో, సమగ్రమైనదిగా, బహుభాషా ఆధారితంగా, ప్రభావవంతంగా మారుస్తామన్నారు. భారతదేశంలోని ప్రతి చిన్నారికీ, వారు ఎక్కడ ఉన్నా, నాణ్యమైన విద్య అందేలా చేయాలనే మా ఉమ్మడి కట్టుబాటును ఈ భాగస్వామ్యం ప్రతిబింబిస్తోంది అని చెప్పారు. ఈ భాగస్వామ్యం ద్వారా,%శ్రీ% జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎన్ సీ ఈ ఆర్ టీ) యొక్క నమ్మకమైన పాఠ్యపుస్తకాలు, వేగవంతమైన మరియు మల్టీమీడియా ఆధారిత అభ్యాసాన్ని అందించే క్యాట్‌బుక్ అనే పరస్పర క్రియాశీల డిజిటల్ పాఠ్యపుస్తకాలుగా మారనున్నాయన్నారు. పాఠాలను జీవంతం చేసే వీడియోలు, యానిమేషన్లు మరియు సిమ్యులేషన్ల ద్వారా విద్యార్థులు మరింత ప్రయోజనం పొందుతారని, అదే సమయంలో, ఉపాధ్యాయులు బోధన సన్నాహాలను సులభతరం చేసి, బోధన పంపిణీని మెరుగుపరచడానికి రూపొందించిన కృత్రిమ మేధ ఆధారిత తరగతి గది పరికరాలు, అనువాదకాలు, నిఘంటువులు మరియు ఆడియోబుక్స్ వంటివాటిని ఉపయోగించే అవకాశాన్ని పొందుతారని చెప్పారు. ముఖ్యంగా, ఈ వనరులు ఆఫ్లైన్‌లో కూడా అందుబాటులో ఉంటాయని, దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ సమానమైన విద్యా ప్రాప్తి సాధ్యమవుతుంది. క్యాట్‌బుక్ విడుదల, భారతదేశం అంతటా 250 మిలియన్లకు పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.

## 29 సంవత్సరాలుగా మట్టి గణపతికే పూజలు

### – ఐదు పుణ్య నదుల నీటితో అక్కడే నిమజ్జనం



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని హనుమాన్‌స్టోన్‌కట్టర్ ఇంద్రానగర్ ఫేజ్ 2 బస్తీలో జరుగుతున్న వినాయక ఉత్సవాలు ప్రత్యేకతను చాటుకుటుంన్నాయి. వ్యవస్థాపక అధ్యక్షులు వేముల యాదయ్య ఆద్వర్యంలో గత 29 యేండుగ్లా జరుగతున్న ఈ ఉత్సవాల్లో మట్టి గణపతి పూజలు అందుకోవడం అదికుడా కేవలం పుట్టమన్నుతో తయారు చేస్తున్న గణపతి ప్రతిమ ప్రత్యేకతగా నిలుస్తుంది. ఈ సందర్భంగా వేముల యాదయ్య మాట్లాడుతూ కాలుష్య నివారణలో భాగంగా ఉత్సవాలను ప్రారంభించిననాటి నుండి మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహానికి పూజలు చేయడం ఇక్కడ ఆనవాయితిగా వస్తుంది. నగర చివార్లలో లభ్యమవుతున్న పుట్టమన్నుతో 5 నుండి 11 అడుగుల ఎత్తు వరకు ప్రతిమ సిద్దం చేసి భక్తిశ్రద్దలతో పూజలు అందుకుంటున్న గణనాధుడికి గోదావరి, కృష్ణ , గంగా లాంటి ఐదు పుణ్య నదుల నుండి తీసుకవచ్చిన నీటితో నెలకొల్పిన చోటే భక్తుల చేత నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాకారం అందిస్తున్న కళాకార్ కృష్ణా రెడ్డి, సిద్దాంతి భరత్ ప్రసాద్, వేముల వెంకటేష్ , చెన్నయ్యలకు యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## కోహినూర్ థియేటర్ కార్నివల్ ఫెస్టివల్ లోగో ఆవిష్కరణ

రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 19 : క్రియేటివ్ థియేటర్, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కోహినూర్ థియేటర్ కార్నివల్ ఫెస్టివల్ లోగోను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ , సీనియర్ జర్నలిస్ట్, గద్దర్ అవార్డు గ్రహీత డా. పొన్నం రవిచంద్ర చేతుల మీదుగా రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు నిర్వహించే నాటక మహోత్సవంలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి తెలంగాణ రంగస్థల సాంస్కృతిక సంపదను ఒకే వేదికపైకి తీసుకురావడం చేస్తున్న ప్రయత్నమన్నారు. తెలంగాణ జానపద కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కల్పించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. సెప్టెంబర్ 15, 16, 17 తేదీలలో రవీంద్రభారతి, తెలుగు విశ్వవిద్యాలయంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

8 వైవిధ్యభరితమైన నాటక ప్రదర్శనలతో పాటు వివిధ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, తెలంగాణ జానపద కళా ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు, స్టాల్స్ విద్యార్థులు, వృత్తి నిపుణులు అందరికీ అద్భుత అనుభవాన్ని అందించనున్నాయని పేర్కొన్నారు.



క్రియేటివ్ థియేటర్ వ్యవస్థాపకుడు అజయ్ మంకెనపల్లి.. మాట్లాడుతూ, ఆసక్తి కలిగిన అంతర్జాతీయ, జాతీయ నాటక సంస్థలు తమ నాటకాలను ఈ ఫెస్టివల్‌లో ప్రదర్శించడానికి దరఖాస్తులను పంపవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8328519601, 9849089642 సంప్రదించాలన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీపై ప్రజల్లో అవగాహన పెంచి అక్షరాస్యతను అభివృద్ధి చేయాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీపై ప్రజల్లో మరింత అవగాహన పెంచి జిల్లా స్థాయిలో అక్షరాస్యతను అభివృద్ధి చేసేందుకు పాటు పడాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. టాస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ క్రాంతిరెడ్డితో సమావేశంలో,పాఠశాల మాని వేసినవారు,అంచు వర్గాలవారు, పదోన్నతులకోసం విద్యార్హతలు పొందదలుచుకున్న ప్రభుత్వ ఉద్యోగులకు చేరుకునేవిధానాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. జిల్లాలో బంజారావాడలు అధికంగా ఉన్నందున,అక్కడ ఓపెన్ స్కూల్స్ ప్రయోజనాలపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. చిన్న వయసులోనే చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్స్ ఒక వరంలాంటిదని,మరోసారి చదివే అవకాశం ఇస్తాయని,అలాంటి వారికి అవగాహన కల్పించే బాధ్యత అధికారులందరిదన్నారు. విద్యే శక్తికి మూలం,ప్రతి ఒక్క డ్రాప్ అవుట్ విద్యార్థికి మళ్ళి నేర్చుకునే అవకాశం కల్పిస్తామని ఆమె చెప్పారు.

## హరిత కార్యక్రమాలను ప్రారంభించిన రీ సస్టైనబిలిటీ



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రముఖ వృత్తాకార ఆర్థిక పరిష్కారాల ప్రదాత అయిన రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ ఈ పండుగ సీజన్ పురస్కరించుకుని రెండు ప్రభావవంతమైన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ప్రారంభించినట్లు నేడు వెల్లడించింది. వీటిలో 92.7 బిగ్ ఎఫ్ఎం సహకారంతో తమ అవార్డు గెలుచుకున్న గ్రీన్ గణేశ కార్యక్రమం యొక్క18వ ఎడిషన్ మరియు దాని స్మార్ట్, యాప్-ఆధారిత వ్యర్థ సేకరణ వేదిక, ఆక్రి - పవర్డ్ బై రీ సస్టైనబిలిటీ పరిచయం చేస్తున్నాయి. ఈ రెండు కార్యక్రమాలు మై హోమ్ భుజ వద్ద ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి నటుడు తనికెళ్ళ భరణి,నటి మధుశాలిని,రీ సస్టైనబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ మసూద్ మల్లిక్,92.7 బిగ్ ఎఫ్ఎమ్ సీఈఓ సునీల్ కుమారన్,మై హోమ్ భుజ నివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 19 నుండి సెప్టెంబర్ 2 వరకు బిగ్ ఎఫ్ఎం ఆర్ జెల నేతృత్వంలో నగరవ్యాప్తంగా బంకమట్టి విత్తనాల విగ్రహాల పంపిణీతో పాటు ఇంటరాక్టివ్ ఆన్-గ్రౌండ్ మరియు ఆన్-ఎయిర్ కార్యక్రమాలు కూడా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వృత్తాకార ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం,ప్రజలలో పర్యావరణ స్పృహ కలిగించటంతో పాటుగా బాధ్యతను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.గ్రీన్ గణేశతో పండుగ వేడుకలను తిరిగి ఊహించుకోవడం పర్యావరణ అనుకూల వేడుకల కోసం ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయని,గత సంవత్సరం హైదరాబాద్‌లో జరిగిన గణేష్ ఉత్సవాలు కారణంగా హుస్సేన్ సాగర్ చెరువు నుండి మాత్రమే 6,000 టన్నులకు పైగా నిమజ్జనం తర్వాత వ్యర్థాలను తొలగించారని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఒపి) తో తయారు చేయబడిన మరియు విషపూరిత పెయింట్లతో పూత పూసిన సాంప్రదాయ విగ్రహాలు పూర్తిగా కరిగిపోవు అవి భార లోహాలను విడుదల చేస్తాయని,నీటిలో ఆక్సిజన్ స్థాయిలను తగ్గిస్తూ జల చరాలకు హాని కలిగిస్తాయన్నారు.

## ఘనంగా మల్టీమీడియా ప్రొఫెషనల్ యు 5 ఎ ఇన్‌చార్జ్ సి.ఈ. ఓ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃక్రియేటివ్ విజువలైజర్, క్వాలిటీ అనలిస్ట్, మల్టిమీడియా ప్రొఫెషనల్ యు 5 ఎ ఇన్‌చార్జ్ సి.ఈ.ఓ, ఫౌండర్ చైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వనస్థలిపురంలోని వారి కార్యాలయంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. కె. రమేష్ నాయుడు, గోల్డెన్ ఫీట్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, వివన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ వి. నరేందర్, రాక్ అండ్ రోల్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ ప్రొప్రైటర్ కె. కిరణ్‌కుమార్, దిండి సంతోష్ కురుమ తదితరులు హాజరై శ్రీనివాస్‌కు పుష్పగుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్‌లో కేబుల్ కట్స్‌తో ప్రధాన నెట్‌వర్క్ అవుటేజ్

### - సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన

హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలో ఇటీవల ఫైబర్ టు హోమ్ కనెక్టివిటీ తీవ్రంగా దెబ్బతింటోంది. తెలంగాణ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చర్యల వల్ల ఇంటర్నెట్ కేబుల్స్ కట్ అవ్వడం కారణంగా ఈ సమస్యలు ఏర్పడుతున్నాయని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్) వెల్లడించింది. నేడు కూడా పెద్ద ఎత్తున కేబుల్ కట్స్ జరగడంతో వేలాదిమంది హోమ్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని కాయ్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ డా. ఎస్.పి. కోచర్ తెలిపారు. “ఇంటర్నెట్ కేబుల్స్‌లో ఎలక్ట్రిసిటీ ఉండదు. అవి విద్యుత్ మౌలిక సదుపాయాలకు సంబంధం లేనివి. కానీ ఎలక్ట్రిసిటీ శాఖ అనవసరంగా ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్‌ను కత్తిరించడం వల్ల నెట్‌వర్క్ అవుటేజ్‌లు వస్తున్నాయి. ఇంటర్నెట్ ఇప్పుడు కీలకమైన అవసరమైన సేవ. కాబట్టి కేబుల్స్ కత్తిరించే చర్యలను వెంటనే ఆపాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం” అని కాయ్ స్పష్టం చేసింది. ప్రస్తుతం సేవలను పునరుద్ధరించేందుకు టెలికాం కంపెనీలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని కూడా పేర్కొంది.

# సఫిల్ గూడ చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు ప్రారంభం..!

## అధికారులతో కలిసి పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎట్టకేలకు మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనా నికి అవసరమైన పనులు మంగళవారం ప్రారంభమైనాయి. ఇక్కడ నిమర్జన ఏర్పాట్లు ఇంకా మొదలు పెట్టలేదని సోమవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ నిర సన చేపట్టిన సంగతి అందరికీ తెలిసిందే. స్థానిక కార్పొరేటర్ నిరసన మేరకు జీహె చ్ఎంసీ అధికారులు, అఘామేఘాల పై ఈ పనులు చేపట్టడంతో శ్రవణ్ పర్యవేక్షించా రు. ఈ సందర్భంగా ఆయన, అధికారులకు

పలు సూచనలు చేశారు. నూతన బోర్లను పైప్ లైన్ ద్వారా అందుబాటులో తేవాలని, ఈ చెరువులో గుర్రపు డెక్క వేగంగా తీయా లని, నిమజ్జన ప్రదేశంలోని బేబీ పాండ్ లో నిలువ నీటిని మోటార్ ద్వారా తీసివేయాల ని, గోడ ఎత్తు పెంచాలని, సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని, టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అంతే గాకుం డా గుర్రపు డెక్క తీసివేతకు, 'రాంకీ' సంస్థ ఆధ్వర్యంలో అదనపు వాహనాలను ఏర్పా టు చేయాలని ఆయన, జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు ఫోన్ చేశారు. సఫిల్ గూడ గేట్ వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు ఫెన్సింగ్ వెయ్యాలని ఏడిఈ చంద్రశేఖర్ ను కోరారు.



డిఈ మహేష్ ను సస్పెండ్ చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్

ఎప్పుడు చూసినా ఎదో ఒక సాకుతో, ఫీల్డ్ వర్క్ అని చెప్తూ పనులు పూర్తి చెయ్యని డి. ఈ మహేష్ ను సస్పెండ్ చేయాలని కార్పొ రేటర్ శ్రవణ్ డిమాండ్ చేశారు. సఫిల్ గూడ చెరువు కి నోడల్ ఆఫీసర్ అయిన మహేష్ గుర్రపు డెక్క తీయించడంలో పూర్తిగా విఫల మైనారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, ఏఈ నవీన్, రమేష్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతరానికి ఆత్మవిశ్వాసమే ఆయుధం

- ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :యువతరానికి ఆత్మవిశ్వాసమే ఆయుధమని, ఆత్మవిశ్వాసంతో దేశ సమైక్యతకు, అభివృద్ధికి ముందడుగు వేయాలని తెలంగాణ శాసనమండలి సభ్యులు మరియు తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అబిడ్స్, బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన ముగింపు ఉత్సవాలలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. చెడుకు దూరంగా, మంచికి మార్గదర్శి కులుగా నిలిచి యువత స్థిరమైన అభివృద్ధి, లక్ష్యాలు ధ్యేయం కావాలని పిలుపునిచ్చారు. ప్రముఖ విద్యావేత్త జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి చైర్మన్ లైన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణం భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని,యువత మేలు కోసం కృషి చేయడం మనందరి బాధ్యత అని అన్నారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు డాక్టర్ డి కుమారస్వామి మాట్లాడుతూ చదువు పూర్తయిన విద్యార్థులు యువకులు నిత్యం కొత్త అంశాలను నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిల్ కార్యదర్శి శ్రీమతి ఇట్టా ఉదయ శ్రీ ,డాక్టర్ రవితేజ, కోఆర్డినేటర్లు జి వేణు గోపాల్ , బి సూర్య, అత్తర్ షరీఫ్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాతీయ ఐక్యత అవార్డు 2025ను కెపి శరత్ కుమార్, ప్రొఫెసర్ బి విద్యావతి, డాక్టర్ టి. రాజరాజేశ్వరి గన్ షామ్, రితీష్ జాగిర్ధర్, పి. సబిత రామకృష్ణ ముదిరాజ్, సిద్దు రెడ్డి, ఫిలోమిన్ సైటిసర్, డాక్టర్ ఈ శంకర్, ఇదా భాస్కర్,డాక్టర్ జి ఎన్ జగన్, పి రామకృష్ణ ముదిరాజులను శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, పూలమాల ఘనంగా సన్మానించారు.

గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు గ్రహీతలు మందడి మహేష్ కుమార్ యాదవ్, హంగత్ సింగ్ మంత్రి,పొట్టేలు శుభోద్ యాదవ్,మహమ్మద్ హినాయత్, డాక్టర్ మణిరాజ్ వైద్య, జె శివశాస్త్రి, కుమారి, శోభిత రెడ్డి, టి విద్యాసాగర్ లకు అవార్డు అంద చేశారు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నృత్య కళాకారుని కుమారి మేఘనరెడ్డి బృందం చేసిన సాంస్కృతిక నృత్య నృత్యాలు ఆహుతులను అలరించాయి.

# విద్యాశాఖలో కార్యాలయం పంచాయతీ

- ఎం ఈ ఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ఆందోళన
- కూకట్‌పల్లి కార్యాలయంలో బాలానగర్ ఎం ఈ ఓ కార్యకలాపాలపై ఆగ్రహం
- కూకట్‌పల్లి ఎం ఈ ఓకు అప్పగించాలని డిమాండ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, బాలానగర్ మండల విద్యాధికారుల(ఎం ఈ ఓ ) పంచాయతీ చిలికి చిలికి గాలివానగా మారింది. ఏకంగా మండల విద్యాధికారి కార్యాలయాన్ని తమ ఎం ఈ ఓ కు అప్పగించాలని కూకట్ పల్లి మండల ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కూకట్ పల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి పరిధిలోగల మండల విద్యాధి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కూకట్ పల్లి మండలం కు చెందిన మండల విద్యాధికారి కార్యాలయం లో గత కొంత కాలంగా బాలనగర్ ఎం ఈ ఓ తిష్ట వేశారు. దీంతో కూకట్ పల్లి ఎం ఈ ఓ కు కార్యాలయం లేకుండా పోయింది. కూకట్ పల్లి మండలానికి ఎం ఈ ఓ కార్యాలయం ఉండి కూడా లేనట్లే అయింది. కూకట్ పల్లి మండల పరిధిలోగల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉపాధ్యాయులకు అందించే బోధన సామాగ్రి, డిజిటల్ యంత్ర పరికరాలు పెట్టుకోవడానికి కార్యాలయం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్స్ , రిటర్మెంట్ అయిన ఉపాధ్యాయుల సర్వీస్ బుక్స్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కూకట్ పల్లి ఎం ఈ ఓ కార్యాలయానికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చి ఎవరు అందుబాటులో లేకపోవడం తో డోర్ లాక్ అంటూ తిరిగి వెళ్లడం జరుగుతుందని ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు.




అదేవిధంగా మండల విద్యాధికారి విద్యా వ్యవస్థకు సంబంధించిన ఏదైనా ఒక ప్రొసీడింగ్ తీయాలన్నా, మండల పరిధిలో విద్యా వ్యవస్థ పై ఏదైనా ఒక మీటింగ్ పెట్టాలన్న కనీసం కార్యాలయం లేకపోవడంతో ఉపాధ్యాయులు ,ఎం ఈ ఓ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కూకట్ పల్లి మండల పరిధిలో గల ఎం ఈ ఓ కార్యాలయమును కూకట్ పల్లి అధికారులకు అప్పగించాలని మండలం లో ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. అయినా ఎవరు స్పందించకపోవడం తో ఉపాధ్యాయులు తమ నిరసనను తెలియజేశారు. ఇకనైనా ఉన్నత అధికారులు బాలానగర్ లోని ఎం ఈ ఓ కార్యాలయానికి సదరు ఎం ఈ ఓ ను పంపించాలని డిమాండ్ చేశారు.

# ప్రైడ్ అఫ్ తెలంగాణ సిరికొండ!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ప్రైడ్ అఫ్ తెలంగాణ అవార్డును శాసన మండలివప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదానా చారికి ప్రధాసం చేశారు. శృతిలయ ఫౌండేషన్ సీల్ వెల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం త్యాగరాయ గానసభలో జరిగింది. హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకురాలు ఆమని కోలేటి దామోదర్ గుప్త పోలీస్ హౌసింగ్ బోర్డ్ పూర్వ చైర్మెన్ అతిథులుగా హాజర య్యారు. అమర గాయనీ గాయకుల ఆరాధనగా సిన్ సంగీత విభావరి జరిగింది.

## జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో బి.టెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ షేక్ పేట్ లోని జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో బి.టెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు, కవి, నాటక రచయిత శ్రీ తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో చేసిన స్ఫూర్తిదాయక సంభాషణతో అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీ జి. రాఘవ రెడ్డి, అధ్యక్షులు, జి.ఎన్.ఐ.టి.ఎస్.బీ శ్రీమతి జి. శ్రీ విద్య రెడ్డి, ఉపాధ్యక్షురాలు, జి.ఎన్.ఐ.టి.ఎస్.బీ డా. కె. రమేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్, జి.ఎన్.ఐ.టి.ఎస్. మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ తనికెళ్ల భరణి మాట్లాడుతూ ఉదయం లేచే అలవాటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ అలవాటు క్రమశిక్షణతోనే సాధ్యమని, ముఖ్యంగా రాత్రివేళల్లో ఎలక్ట్రానిక్ పరికరాలను పరిమితంగా వాడడం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు, దృక్పథం ఎలా పెంపొందించుకోవాలో విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ జి. రాఘవ రెడ్డి, అధ్యక్షులుబీ శ్రీమతి జి. శ్రీ విద్య రెడ్డి, ఉపాధ్యక్షురాలుబీ డా. కె. రమేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసంగించారు. విద్యార్థుల ప్రయాణంలో క్రమశిక్షణ, స్వీయ అవగాహన, పట్టుదల యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థినులు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికి తీసి, ఉత్తమ వ్యక్తులుగా ఎదగడానికి అవసరమైన సహకార వాతావరణాన్ని అందించడంలో కాలేజీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమం కొత్తగా చేరిన విద్యార్థులకు స్ఫూర్తిదాయక ఆరంభంగా నిలిచింది. వారు తమ విద్యా ప్రయాణాన్ని మంచి ఉద్దేశ్యంతో, మరింత ఉత్సాహంతో, ధైర్యంగా ఆరంభించేలా ప్రేరణనిచ్చింది.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో వడ్డేపల్లి ఎంక్లేవ్ పక్కన నాలా మీదుగా మాధవరం నగర్ కాలనీకి ఏర్పాటుచేసిన లింక్ రోడ్ పైన ఇనుప గడ్డర్ ను ఒక ఆటో డీ కొట్టడం వలన వంగిపోయి పడిపోయే ప్రమాద స్థితిలో ఉంది. మంగళవారం అధికారులు ఏ ఈ నిఖిల్ తో కలిసి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల దృశ్య గడ్డర్ ఏ క్షణానైనా పడిపోయే ప్రమాదం ఉన్నందువలన ముందస్తు చర్యలుగా అక్కడి రోడ్డు పైన రాకపోకలు ఆపేసి గడ్డర్ మరమత్తు పనులు వీలైనంత త్వరగా చేపట్టి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు.

# హస్త కళాకారులకు ప్రోత్సాహం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : హస్త ప్రతిభ కళాకారులకు త్వరలో ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు తగిన గుర్తింపు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. రవీంద్రభారతి సమావేశ మందిరంలో తెలంగాణ ఈవెంట్స్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సాంస్కృతిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హస్త లాఘవ కళాకారులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సీనియర్ సినీ నటుడు జెన్నీ మాట్లాడుతూ.. కళాకారులు తమ ప్రతిభను ఎంత మెరుగు పరచుకుంటే అంత ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు .కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకట రమణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఈవెంట్ పరిశ్రమల సంఘం అధ్యక్షులు మునికోటి డేవిడ్ రాజు, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు, సినీ దర్శకుడు కళారత్న మల్లం రమేష్, ప్రముఖ మెజీషియన్ రామడుగు వసంత్ తదితరులు పాల్గొన్నారు. టాట్టూస్, నెయిల్ ఆర్ట్, బెలూన్ ట్విస్ట్, మెహిందీ, కారికేచర్ కళాకారులు పాల్గొని తమ ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం అధ్యక్షునిగా ఎస్.తేజ, ఉపాధ్యక్షునిగా వై.శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.సతీష్, కోశాధికారిగా సి.హెచ్. నవీన్, సంయుక్త కార్యదర్శిగా వి.సతీష్, కార్య నిర్వాహక అధ్యక్షులుగా ఎన్.విజేందర్, వి.శ్రావణ్ ఎన్నికున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ లోగోను అతిథులు ఆవిష్కరించారు.

# స్టాన్లీలో ఘనంగా జరిగిన ఓరియంటేషన్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 18 మరియు 19 రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమాలకు డైరెక్టర్ డా. వి .అనురాధ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ డైరెక్టర్ ఏడిపి శారద , శిరీష సోమయాజుల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ జీవితానికి తొలి అడుగని అన్నారు. ఇంజనీ రింగ్ డిగ్రీ కోసం చేసే ప్రయాణం ఒక వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది, భవిష్యత్తును నిర్మించే ఒక మార్గమని చెప్పారు. ఇంజనీరింగ్ అంటే సమస్యలను పరిష్కరించే ఒక కళ అని, సమాజంలోని అవసరాలను గుర్తించి విజ్ఞానంతో మరియు సాంకే తికతతో పరిష్కారం చూపే ఒక ఆయుధమని వివరించారు. మొదటి సంవ త్సరం అనేది ఒక బలమైన పునాది వేసే సమయమని, ఈ కాలంలో కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా సమయాన్ని సమర్థవంతంగా వినియో గించడం, మంచి అలవాట్లు నేర్చుకోవడం, టీం వర్క్ అభ్యాసం చేయడం కూడా ముఖ్యమని చెప్పారు. విజయం సాధించడానికి మూడు ముఖ్యమైన విలువలు కావాలని, అందులో మొదటిది సమయపాలన, రెండవది సృజనాత్మకత, మూడవది సాంకేతిక నైపుణ్యం అని విద్యార్థులకు తెలియజేశారు. కోడింగ్, ప్రాక్టికల్స్, ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్లు ద్వారా జ్ఞానాన్ని విస్తరించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల అందించే లైబ్రరీ, ల్యాబ్, వర్క్ షాప్ లను విస్తృతంగా ఉపయోగించాలని టెక్నికల్ ఫెస్టివల్స్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను కనపరచాలని సూచన చేశారు. నేటి ప్రపంచంలో ఇంజనీర్లకు అవకాశాలు భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, గ్రీన్ ఎనర్జీ, కమ్యూనికేషన్ సిస్టం, స్పేస్ టెక్నాలజీ ఇవన్నీ ముందున్న అపార అవకాశాలని విద్యార్థులకు గుర్తు చేశారు. ఇంజనీరింగ్ అనేది పుస్తకాలు చదివే కాలం మాత్రమే కాదు జీవన విలువలు నేర్చుకునే, మరియు మానవ సంబం ధాలను గౌరవించే కాలం కూడా అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమాలలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కే కృష్ణారావు, మేనే జ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎల్ రాజుగారు, డీన్ (అకాడమిక్స్) ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , డీన్ (ఇన్నోవేషన్ అండ్ ప్లానింగ్) డాక్టర్ సత్యప్రసాద్ లంక , ఆర్ %డ% డి డైరెక్టర్ డా. విష్ణు వర్ధన్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ డా. బి. వి. రమణ మూర్తి గారు, అడ్మిని స్ట్రేషన్ ఆఫీసర్ ఎ. రమేష్ , అధ్యాపక- అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు మందులు తక్కువ ధరకు అందుబాటులో ఉండాలి

## ప్రముఖ వాస్తు నిపుణులు, ఎఫ్‌సిఐ విశ్రాంత ఇంజనీర్ కృష్ణాదిశేషు పెంటపాటి






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ప్రముఖ వాస్తు నిపుణులు, ఎఫ్‌సిఐ విశ్రాంత ఇంజనీర్, సంస్కార భారతి వనస్థలిపురం అధ్యక్షులు కృష్ణాదిశేషు పెంటపాటి సూచించారు. నేటి ఉరుచుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలతో పాటు అవసరమైన మందులు కూడా ఎంతో అవసరం అన్నారు. అలాంటి మందులు ప్రజలకు తక్కువ ధరకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన ఆకాంక్షించారు. వనస్థలిపురం శ్రీ కృష్ణ దేవరాయనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన దవా ఇండియా జనరిక్ ఫార్మసి స్టోర్‌ను కృష్ణాదిశేషు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరిక్ మెడిసిన్స్ తక్కువ ధరలో అందరికి అందుబాటులో ఉండడం సంతోషకరంగా ఉందన్నారు. దవా ఇండియా జనరల్ మేనేజర్ జోసెఫ్ మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు తమ స్టోర్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని, ఆర్డరు మీద పరిసర ప్రాంతాల పెద్దవారికి ఇంటికి సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

# కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగాకలిసిన చైతన్యనగర్ కాలనీ వాసులు

## కాలనీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న కార్పోరేటర్ లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి సభ్యులు మంగళవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కాలనీలో నెలకొన్న పలు సమస్యలను కార్పోరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జిట్టా సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, పోచమ్మ ఆలయ చైర్మన్ శివకుమార్, సాయిబాబా దేవాలయం చైర్మన్ రామ్‌రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి యాదయ్య, కోశాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వినోద్, సుదాకర్, ఓం రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, చంద్రసేనారెడ్డి, కృష్ణారెడ్డి, సత్యం, శివరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి షణ్ముఖ, శివ యాదవ్, రవీందర్‌రెడ్డి, అశోక్‌కుమార్, సత్యనారాయణ, సాంస్కృతిక కార్యదర్శులు భూపాల్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, ఎండి గౌస్, మహేందర్, కార్యవర్గ సభ్యులు శేఖర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదయ్య, ఫాతిమారెడ్డి, వెంకటయ్య, సత్యనారాయణ, యాదగిరి, గౌరవ సలహాదారులు జనార్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బాలకృష్ణ, లీగల్ సలహాదారులు కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# డీప్ ఫేక్, సైబర్ భద్రతపై గీతంలో కార్యశాల

## లాంఛనంగా ప్రారంభించిన ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు: గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు' అనే అంశంపై రెండు వారాల (12 రోజుల) అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) నిర్వహిస్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్ డ్ పథకం కింద ఏర్పాటు చేసిన ఈ కార్యశాలను ఐఐటీ హైదరాబాదు ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక పరిజ్ఞానంలో భారతీయుల శక్తి, సామర్థ్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. డిజిటల్ యుగంలో ముందుకు సాగడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, పెద్ద భాషా నమూనాలు (ఎల్ఎల్ఎం) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను మనం స్వీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇప్పటికే మనం పారిశ్రామిక విప్లవం, ఆటోమేషన్ వంటి వాటిని అందిపుచ్చుకోలేక పోయామని, కానీ ఈసారి అది పునరావృతం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారంతా వినూత్న విధానాలను అవలంబించాలని ప్రోత్సహించారు. ప్రతిభను పెంపొందించుకోవాలని, బోధనతో పరిశోధనను అనుసంధానించాలని, సురక్షితమైన డిజిటల్ విధానాన్ని నిర్మించడంపై దృష్టి పెట్టాలని అధ్యా పకులకు డాక్టర్ నరహరి శాస్త్రి సూచిం చారు. ఇంత మంచి కార్యశాల నిర్వహణ బాధ్యతను తమపై ఉంచినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. మనం (భారతీయులు) ఎవరికీ తీసిపోమని, జ్ఞాన ఉత్పత్తి, సాంకేతిక ఆవిష్కరణలలో ముందుండి ప్రపంచాన్ని ఏలాలని ఆయన అభిలషించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని గీతంకు తీసు కొచ్చేందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అక్కలక్ష్మి తన స్వాగతోపన్యాసంలో అతిథులను ఆహ్వానించారు. ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం, గూగుల్, టెక్ మహీంద్రా, ఇతర ఐటీ సంస్థల నుంచి ప్రముఖ వక్తలు ఈ రెండు వారాల కార్యశాలలో పాల్గొంటారని తెలియజేశారు.ఆగస్టు 30 వరకు కొనసాగనున్న ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో డీప్ ఫేక్ బెదిరింపులు పెరుగుతున్న ముప్పుకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో పాల్గొనేవారికి విలువైన అంతర్దృష్టులను అందించనున్నారు.

# బహుజన చక్రవర్తి సర్దార్ పాపన్నగౌడ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- బహుజన రాజ్యం స్థాపన కోసం పోరాడుదాం
- బి.ఆర్.ఎస్ పార్టీ వనస్థలిపురం వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబహుజన చక్రవర్తి, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకోవాలని తద్వారా బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడాల్సిన అవసరం ఉందని బి.ఆర్.ఎస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్, గోల్డెన్ ఫీల్డ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ లగ్గోని శ్రీధర్‌గౌడ్ ఆకాంక్షించారు. బహుజనుల రాజకీయ, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప యుద్ధ వీరుడు పాపన్నగౌడ్ చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా పాలకవర్గాలు ముందుకు సాగాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమ కారుడు దూసరి మదుగౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఫేస్ – 4 చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లగ్గోని శ్రీధర్‌గౌడ్ పాల్గొని పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు, మొగలుల పాలనను ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్ర ఆయన గొప్పతనం చాలా కాలంగా మరుగున పడిపోయిందని, చరిత్ర పుటల్లో నిలిచేలా, భావితరాలకు తెలిసేలా ఉత్సవ కార్యక్రమాలను పాలక వర్గాలు అధికారికంగా నిర్వహించాలని రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో పాపన్నగౌడ్ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాల్సిన అసరం ఉందన్నారు.

# సోమాజిగూడలో 21న యూని ఎక్స్‌పర్ట్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్




బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలని కలలుకంటున్న విద్యార్థులకు శుభవార్త. యూని ఎక్స్‌పర్ట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21న సోమాజిగూడలోని కార్యాలయంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించబడనుంది. అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియాలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణావకాశమని ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు.ఈ ఫెయిర్‌లో 60కి పైగా విశ్వవిద్యాలయాలు పాల్గొననున్నాయి. విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్, ప్రాసెసింగ్, స్పాట్ అడ్మిషన్లు, 60 శాతం వరకు స్కాలర్షిప్‌లు లభిస్తాయని తెలిపారు. యూనివర్సిటీ ఎంపిక, అప్లికేషన్ వివరాలు, వీసా గైడెన్స్, మాక్ ఇంటర్వ్యూలపై అవగాహన కల్పించబడనుంది. మరిన్ని వివరాలకు 9912328645ను సంప్రదించవచ్చు.

## రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుంది : పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సిఎన్ జి సబ్సిడీ ఆటోల స్కీం లో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని షంషీగూడ శ్రీనగర్ కాలనీల కు చెందిన లబ్ధిదారులకు ఏడు ఆటోలు మంజూరు అయినాయి. మంజూరైన ఆటోలను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా, లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుంది అని ,వివారి జీవితాల్లో వెలుగు నింపినట్లు ఉంటుంది అని, ఆటో లు బాగా నడుపుకొని జీవితంలో పైకి రావాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఆటో లబ్ధిదారులు ఎం రాజు, తిరుపతి, శంకర్ ,రాంబాబు, దేవేందర్, రాజు, శివుడు వీరు షంషీగూడ శ్రీనగర్ కాలనీలో నివసిస్తారు ఈ ఏడు మందికి ప్రభుత్వం తరఫున సిఎన్జి ఆటోలు మంజూరైనవి అని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఏడు మంది ఆటో వాళ్ళు సీఎం రేవంత్ రెడ్డి, పిఏసి చైర్మన్ గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు పిఏసి చైర్మన్ గాంధీ ఈ ఆటోలను ప్రారంభించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు మారెళ్ళ శ్రీనివాసరావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పురెందర్ రెడ్డి, మల్లయ్య, పవన్ గౌడ్, కాజా, శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు వీరన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క తొలగింపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబిర్ చెరువులో, చెరువు చుట్టుపక్కల కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు, గుర్రపు డెక్క తొలగింపు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అంబిర్ చెరువు పూర్తిగా నిండు కుండల నిండు కుంది అని అన్నారు. అంబిర్ చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నవి అని, అంబిర్ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. చెరువు చుట్టుపక్కల కాలనీల ప్రజల విజ్ఞప్తి మేరకు గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగినది అని అన్నారు. గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడలని అన్నారు. గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గనని తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ యున్జీడి నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని పేర్కొన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె)



నిర్మాణం చెరువు యొక్క అలుగు నిర్మాణము చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని, చెరువు సుందరికరణ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్. దేవి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిర్లాను లీక్‌ప్రూఫ్ పైప్స్ నూతన సాంకేతిక మార్కెటింగ్ ప్రచారం




హైదరాబాద్, మేజర్ న్యూస్: బహుళ బిలియన్ డాలర్ల విలువ గల సి కె ఎ బిర్లా గ్రూప్ లో భాగమైన బిర్లాను, తన తాజా బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం ఒక శక్తివంతమైన హామీపై ఆధారపడినది: "బిర్లాను లీక్‌ప్రూఫ్ పైపులతో అనంతమైన మనశ్శాంతి". ఈ ప్రచారం వినియోగదారుల ప్రధాన సమస్య అయిన లీకేజ్ సమస్యను పరిష్కరించడంపై దృష్టి సారిస్తుంది. దీర్ఘకాలిక విశ్వసనీయతపై నెలకొన్న అనుమానాలను తొలగిస్తూ, బిర్లాను లీక్‌ప్రూఫ్ పైపులను నమ్మదగిన పరిష్కారంగా ఆవిష్కరిస్తుంది. బిర్లాను పైపులు ఆధునిక ఆవిష్కరణలు, నాణ్యత ప్రథమ ఉత్పత్తి విధానాలు, భవిష్యత్ ఆవశ్యకతలకు అనుగుణంగా రూపొందించిన ఉత్పత్తి శ్రేణితో సురక్షితమైన, దీర్ఘకాలిక ప్లంబింగ్ వ్యవస్థలకు నాయకత్వాన్ని చాటుతున్నాయి. బిర్లాను చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పియూష్ బచ్లాస్ మాట్లాడుతూ, "ఈ ప్రచారం మమ్మల్ని నిజంగా విభిన్నంగా చేసే విషయాలను సంగ్రహిస్తుంది – లీక్‌ప్రూఫ్ పనితీరు యొక్క వాగ్దానం మరియు మా కస్టమర్లు ప్రతిరోజూ బిర్లా పేరుపై ఉంచే నమ్మకం. లీకేజీ వినియోగదారులకు నిరాశపరిచే పునరావృతమయ్యే ఆందోళనగా ఉండటంతో, ఈ ప్రచారం ప్రేమపూర్వక పద్ధతిలో పరిష్కారాన్ని అందించడానికి ఇద్దరు పిల్లల మధ్య సంభాషణను ఉపయోగిస్తుంది. బిర్లాలో, స్థిరమైన డిజైన్ మరియు కఠినమైన నాణ్యతతో ఖచ్చితమైన ఆవిష్కరణలను కలపడం ద్వారా మేము మనశ్శాంతిని సృష్టిస్తాము. క్లిష్టమైన సమస్యను పరిష్కరించడమే కాకుండా భవిష్యత్ నీటి నిర్వహణ పరిష్కారాల కోసం టోన్‌ను సెట్ చేయడం ద్వారా వినియోగదారులతో మరింత అర్థవంతమైన రీతిలో కనెక్ట్ అవ్వడానికి ఈ ప్రచారం మా నిబద్ధత." ఈ లైట్-హార్టెడ్ చిత్రం డిడిబి ముద్రా కల్పించి, మీడియా అప్‌డేట్ బాధ్యతను మ్యాడిసన్ నిర్వహిస్తోంది. బిర్లాను బ్రాండ్ యొక్క ప్రధాన వాగ్దానం "నో లీకేజ్" ఆధారంగా, ఈ ప్రచారం ఆ వాగ్దానాన్ని ఒక ఉపమానం హాస్య కథనం ద్వారా ప్రదర్శిస్తుంది. బిర్లాను లిమిటెడ్ పైప్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అరుణ్ కుమార్ మాగూ ఇలా వ్యాఖ్యానించారు: "బిర్లానులో, మేము చేసే ప్రతి పనిలోనూ ఆవిష్కరణ ముందంజలో ఉంటుంది. ఇంజనీరింగ్ నైపుణ్యం నుండి స్థిరమైన తయారీ ప్రక్రియల వరకు, మేము ప్రతి దశలోనూ ముందుకు ఆలోచిస్తాము. బిర్లాను యొక్క యాజమాన్య ట్రూఫిట్ టెక్నాలజీ అనేది అధునాతన అచ్చు రూపకల్పన మరియు ఖచ్చితమైన పైపు వెలికితీతను సజావుగా అనుసంధానించే తయారీ ప్రక్రియ. ఈ ప్రచారం టెలివిజన్, డిజిటల్, యాక్టివేషన్‌లను విస్తరించి ఉన్న ఇంటిగ్రేటెడ్ మీడియా వ్యూహం ద్వారా అమలు చేయబడుతోంది, ఇది పట్టణ గ్రామీణ మార్కెట్లలో విస్తృతమైన చేరువ మరియు ప్రభావాన్ని నిర్ధారిస్తుందని సంస్థ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# ఘనంగా సతీష్ అరోరా జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా జన్మదిన వేడుకలు ఆర్ఆర్ చికెన్ సెంటర్ రోడ్ నెంబర్ 3 ఆఫీస్ దగ్గర అయినా అభిమానులు శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీస్సులతో బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు పవన్ కుమార్ చేతుల మీదుగా శివానంద రీహబిలేషన్ సెంటర్ పేషెంట్ లందరికీ పండ్లు, బ్రెడ్స్. స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివానంద రెహబులేషన్ హెడ్స్ అనంత రెడ్డి, డాక్టర్ యోబు, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, ప్రభాకర్ గౌడ్. వెంకటేష్ చౌదరి, సాయిబాబా చౌదరి, రాజేష్ రాయ్, రాజశేఖర్ రెడ్డి. సత్య ప్రకాష్. కంచనపల్లి నాగరాజు, చిక్కం వంశీ. మురళి ,శరత్ , శ్యామ్, శ్రీనివాసరాజు, లక్ష్మణ్.వలవల నాయుడు, దినేష్, మోజెస్, రావెల్, ప్రకాష్, సురేష్, రంగమోహన్, బాలాజీ, బొట్టు విష్ణు, నాని, లక్ష్మణ్, అనిల్, ప్రభాకర్, టిఫిన్స్ కృష్ణ, నాగేశ్వరరావు, పాపారాయుడు,



సుభాష్ గౌడ్, వివేక్ నగర్ శ్రీనివాస్, జశ్వంత్, రవీందర్ రెడ్డి, బండి ప్రభు, రమణ, పృధ్వీరాజ్, శ్రీకాంత్, గోవింద్, ప్రతాప్, తిరుపతిరావు. ప్రసాదరావు. , శ్రీనివాసరాజు, శ్రీనివాస్ చౌదరి,సత్య ప్రకాష్, చిన్న ప్రకాష్, నాగేశ్వరావు, లక్ష్మణ్ ,పాతూరు గోపి, సాయి, రమేష్ చౌదరి, , దినేష్ ,ప్రభాకర్ , వెంకటరెడ్డి, నాని, దేవా, బాలకృష్ణ, శివానంద యూసఫ్,కన్నలత. లక్ష్మీ రాజ్యం,రమాదేవి. భారతి. హేమ. సావిత్రి , అనిత, ప్రేమలత,లలిత, ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'జాన్ బీ' పుట్టినరోజు వేడుక





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు షేక్ జాన్ బీ సోమవారం సాయంత్రం తన పుట్టినరోజు వేడుకను ఆనందోత్సాహాల నడు మ ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులతో పాటుగా, దళిత బహుజన మహిళా సేవా సంఘం సభ్యులు, ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పొదుపు గ్రూపు సభ్యులు, ఆర్ పీలు ఆమెను కలిసి పూలబొకే, శాలువా లతో సన్మానించి హార్దిక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశా రు. ఆమె ఇలాంటి మరెన్నో పుట్టినరోజు సంబురాలు జరుపు కోవాలని, ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు తన సేవలందించి వారు ఆకాంక్షిం చారు. వారందరి ఆనందోత్సాహాల నడుమ 'జాన్ బీ' కేక్ కట్ చేసి వారికి తినిపించారు. తన పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న వారికి, అలాగే సోషల్ మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు అందజేసిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఆధునికతతో కూడిన విద్యనందించడమే మా లక్ష్యం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ విద్యార్థులకు ఆధునికతతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ కళాశాల లక్ష్యమని చైతన్య హబ్ జూనియర్ కళాశాల చైర్మన్ వి వి.హనుమంతరావు అన్నారు.మంగళవారం రాంకోఠిలోని జైన్ భవన్ లో చైతన్య హబ్ జూనియర్ కళాశాల 'ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్' ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలతో అందరిని అలరించారు.వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.అనంతరం చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి కీలకమైన జీవిత, విద్యా నైపుణ్యాలతో పాటు వారిని గొప్ప వ్యక్తులుగా తయారు చేయడమే తమ కళాశాల లక్ష్యంగా పెట్టుకుందన్నారు.హిమాయత్ నగర్ కేంద్రంగా ఉన్న చైతన్య హబ్ జూనియర్ కళాశాల ఏసీ క్యాంపస్ లో దాదాపు 26 ఏండ్లకు పైగా అపార అనుభవం ఉన్న అంకిత భావం కలిగిన బృందం ఉందన్నారు.తమ కళాశాలలో ఎంపీసీ, ఐఐటీ, బీపీసీ, నీట్, ఎంఈసీ, సీఈసీ, సీఏ/ఐపీఎంఏటీ తదితర కోర్సులు అందిస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా తమ విద్యా సంస్థ పని చేస్తుందని, ప్రతి ఏడాదిలో ఎందరో తమ కళాశాల విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు ఎంపికవ్వడమే దీనికి నిదర్శనమన్నారు.ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ కె.శంకర్, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిట్టల సత్తయ్య కన్నుమూత

### సత్తయ్య మృతి బాధాకరం : మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు పిట్టల శ్రీనివాస్ తండ్రి పిట్టల సత్తయ్య పరమపదించారు. ఆయన కన్నుమూశారన్న సమా చారం అందుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మంగళవారం మృతుడి నివా సానికి వచ్చి, భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబీకులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ మిత్రుడు పిట్టల శ్రీనివాస్ తండ్రి పిట్టల సత్తయ్య మృతి బాధాకరమ న్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగా లని ప్రార్థిస్తున్నానని అన్నారు. నివాళులర్పిం చిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు లక్ష్మీకాంతరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎస్ ఆర్ ప్రసాద్, బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, గుండా నిరంజన్, పిట్టల నాగరాజు, మహ్మద్ యూసిఫ్, సయ్యద్ మబ్బు, వైనాల ప్రవీణ్, సంతోష్ రాందాస్, బాలరాజుయాదవ్, అగమయ్య,యాదగిరి, ఆశా, ప్రభ,అర్వరాజు, యాది, ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు.

# అభిరుచి ఉంటేనే ఏఐని మించిన ఫోటోలు సాధ్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో నీ టి యు డబ్ల్యూ జే కార్యాలయ ఆడిటోరియంలో తెలంగాణ ఫోటోగ్రాఫర్ల జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను మంగళవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ లు పాల్గొన్న ఈ కార్యక్రమానికి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఛాయాచిత్ర ప్రదర్శనను అతిధులతో కలిసి ప్రారంభించి , చిత్రాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభిరుచి ఉంటే తప్ప ఏఐని మించిన ఫోటోలు తీయడం సాధ్యం కాదని అన్నారు. ఫోటోగ్రాఫర్లు వృత్తిపరంగా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం తరపున పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మీ కుటుంబ సభ్యుడిగా తన తరపున అవసరం ఉంటే సాయం చేస్తానని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఫోటోగ్రాఫర్లు వారదులుగా పనిచేస్తారని కితాబిచ్చారు.

అంతేకాకుండా తాను ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకుడి నుంచి చేసిన పోరాటాలకు చెందిన ఫోటోలు ఏమైనా ఉంటే తనకు అందజేయాలని కోరారు. అనంతరం టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోలు తీపి జ్ఞాపకాలని, వాటిని చూస్తే పాత జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని అన్నారు. ఫోటోగ్రాఫర్ల జీవితాలు రిస్క్ తో కూడినవని తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. చైతన్యవంతంగా తయారైతే తప్ప ఫోటోగ్రాఫర్లకు భవిష్యత్తు లేదని అన్నారు. ఇప్పటికన్నా ఊహించని ఫోటోలు భవిష్యత్తులో ఫోటోగ్రాఫర్లు తీయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్ ప్రధాన కార్యదర్శి హరి కార్యవర్గ సభ్యులు ఏ రాజేష్ అనిల్ ఇతర సీనియర్ ఫోటోగ్రాఫర్లు అధిక పాల్గొన్నారు.

- 23వ రాష్ట్రస్థాయి ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి
- అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు
- వృత్తిపరమైన ఇబ్బందులను పరిష్కరిస్తాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- ఫోటోలు గతకాలపు తీపి జ్ఞాపకాలు
- టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి
- చైతన్యవంతంగా తయారైతే నే ఫోటోగ్రాఫర్లకు భవిష్యత్తు ఉంటుంది
- ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి



# సైరన్‌లను వాడితే చట్టపరమైన చర్యలు

-అడిషనల్ డీసీపీ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరిక



అమీర్‌పేట,మేజర్ న్యూస్:ప్రభుత్వ అనుమతి లేకుండా వాహనాలకు సైరన్‌లు బిగించుకోవడం చట్ట విరుద్ధమని,నిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం అమీర్‌పేట మైత్రివనం వద్ద ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస రెడ్డితో కలిసి ఆయన సైరన్‌లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్,ఫైర్ ఇంజన్, అంబులెన్స్,న్యాయమూర్తులు వంటి వారికి మాత్రమే సైరన్‌లు ఉపయోగించడానికి అధికారిక అనుమతులు ఉన్నాయని స్పష్టం చేశారు.మిగతా వ్యక్తులు సైరన్ మోగిస్తే అది చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.అనుమతి లేకుండా సైరన్ ఉపయోగించిన వాహనదారులకు రూ.1000 జరిమానా విధించడంతో పాటు సైరన్ స్పీకర్‌ను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.అదే విధంగా రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనదారులు,ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారికి రూ.1200 జరిమానా తప్పదని డీసీపీ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రమాదకర డ్రైవింగ్‌తో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఆయన సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను కోరారు.ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇస్తే,వారి వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సీ) ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేయబడుతుందని హెచ్చరించారు.వాహనదారులు తమ వాహనాలకు మెకానికల్ సమస్యలు లేకుండా చూసుకోవాలని,ప్రకృతి వైపరీత్యాల సమయంలో మానవ తప్పిదం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కోరారు.

# గణేశ్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**గణేష్ మండపాల వద్ద అన్ని జాగ్రత్తలను పాటించాలి : చందానగర్ పోలీసులు**





చందానగర్,మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసులు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా మండపాలను ఏర్పాటు చేయకూడదని, ట్రాఫిక్ సజావుగా సాగేందుకు కృషి చేయాలని అన్నారు. డీజేలతో భారీ ఎత్తున శబ్ద కాలుష్యానికి పాల్పడవద్దని సూచించారు. గణేష్ మండపాల సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు అవసరమైతే పోలీసులకు సహకరించాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద క్రమ శిక్షణ పాటించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మండపాల వద్ద విద్యుదాఘాతానికి తావు లేకుండా పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపక శాఖ రక్షణ ప్రమాణాలను పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు 120 మంది వరకు పాల్గొన్నారని పోలీసులు తెలిపారు.



ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో శ్రీ శ్రీ శ్రీ భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి 24 వ కళ్యాణ వార్షికోత్సవ వేడుకల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సతీష్ గౌడ్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, ఆలయ పాలక మండలి సభ్యులు వెంకటేశ్వర నగర్ బస్తి వాసులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆత్మీయ సభను విజయవంతం చేద్దాం : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పిలుపు




హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు లు అన్నారు. మంగళవారం మియాపూర్ లోని అతిథి బాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24 మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల త్యాగం, కష్టపాటు, అంకితభావమే పార్టీకి బలం. ఈ ఆత్మీయ సమ్మేళన సభ ద్వారా ప్రతి కార్యకర్తకు పార్టీ భవిష్యత్తుపై స్పష్టత లభించనుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ బలోపేతం దిశగా కలిసి ముందుకు సాగేందుకు ఇది ఒక వేదిక కానుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్ ,వాలా హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు, రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్, శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




సూర్య
www.suryaa.com
హెల్పర్స్ కావలెను
ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఉచిత మెగా సర్జికల్ కరెక్షన్ హెల్త్ క్యాంపును ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ శ్రీజిష్ణుదేవ్ వర్మ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాజ్‌భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీహాల్‌లో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్,డిజెబుల్ ఫౌండేషన్ ట్రస్ట్,డా. నారి చారిటెబుల్ ట్రస్ట్,అగర్వాల్ సేవా దళ్ ,రవి హెలీయస్ హాస్పిటల్,పిత్తి ట్రస్ట్‌ల సంయుక్త సారథ్యంలో ఉచిత మెగా సర్జికల్ హెల్త్ క్యాంపును రాష్ట్ర గవర్నర్ శ్రీజిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్ అదూరి, ఏమ్మెల్యే కాలే యాదయ్య,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,గవర్నర్ జాయింట్ సెక్రెటరి జె. భవాని శంకర్, డిజెబుల్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య,ఐ.ఆర్.సి.ఎస్. సి.ఈ.ఓ. శ్రీరాములు,హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ భీమ్‌రెడ్డి,డా. వి. విజయ్ భాస్కర్,శరద్ పిత్తి అగర్వాల్, డా. కీర్తనా,డా. నారి ఫౌండేషన్‌తోపాటు పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులకు ఉచితంగా వైద్య పరీక్షలతోపాటు కృత్రిమ పరికరాలను పంపిణీ చేశారు.

## అనాథ శరణాలయాలకు అనుమతులు తప్పని సరిగ్గా తీసుకోవాలి : జిల్లా సంక్షేమ అధికారి ఇ. అక్కేశ్వర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బాలల న్యాయ చట్టం-2015 ప్రకారం 18 సంవత్సరాలలోపుబాల,బాలికలకు ఆశ్రయం కల్పిస్తున్నటువంటి ప్రతి అనాథ శరణాలయం తప్పని సరిగ్గా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా తగిన రిజిస్ట్రేషన సర్టిఫికేట్‌ను పొంది ఉండవలెనని హైదరాబాద్ జిల్లా సంక్షేమ అధికారి,మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి .ఇ. అక్కేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. పిల్లలకు ఆశ్రయం కల్పిస్తూ రిజిస్ట్రేషన సర్టిఫికేట్ పొందనటువంటి అనాథ శరణాలయం/స్వచ్ఛంధ సంస్థపై బాలల న్యాయ చట్టం (జువైనల్ జస్టీస్ చట్టం)2015 సెక్షన్ (42) ప్రకారంగా ఒక సంవత్సరం జైలు శిక్ష,లక్ష రూపాయల వరకు జరిమాన విధించడం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు మార్గ దర్శకాల ప్రకారంగా ప్రతి అనాథ శరణాలయం తప్పని సరిగ్గా చట్టబద్దంగా రిజిస్ట్రేషన్ పొందాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్-11వ విడతలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో రిజిస్టర అయిన అన్ని స్వచ్ఛంధ సంస్థలను,అనాథ శరణాలయాలను పోలీస్ సిబ్బంది,జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బందిద్వారా పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. అదే సమయంలో అనుమతి లేకుండా నడుస్తున్నటువంటి అనాథ శరణాలయాలను గుర్తించి, వాటిపైనకూడ తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ జిల్లాలో ఏదైనా అనాథ శరణాలయం బాలలకు ఆశ్రయం కల్పిస్తూ ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయించుకోనట్లయితే వెంటనే సంబంధిత మహిళా,శిశు సంక్షేమ శాఖ వారిని సంప్రదించి తగిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను పొందవల్సి ఉంటుందని ఆయన తెలిపారు.పూర్తి వివరాలకోసం ఫోన్ 9063504892/9959614272/8499888255 అనే నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## 3రోజుల పాటు వైభవంగా శ్రీకృష్ణాష్టమి డ్యాన్స్ ఈవెంట్!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ విక్కీమాస్టర్ (ప్రోగ్రాం డైరెక్టర్,నాట్యగురువు)ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయగానసభ ప్రధాన ఆడిటోరియంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు మూడురోజుల పాటు కనులపండువగా జరిగాయి. ఇంటర్నేషినల్/ఆల్ ఇండియాగోల్డ్‌మెడలిస్ట్, ఫ్రైడ్ ఆఫ్ సెలబ్రెటీ, అకాడమీ అధ్యక్షుడు విక్కీమాస్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ బాలల్లోని కళలను వెలికితీసేందుకు నిరంతరం పాటుపడుతుందని అన్నారు. తెలంగాణలోని కళలను ,సంప్రదాయలను విశ్వవ్యాప్తం చేయడమే అకాడమీ లక్ష్యమన్నారు. బంగారు తెలంగాణలో మన కళాసంపద బంగారమే నని విక్కీమాస్టర్ పేర్కొన్నారు.

## దేశభక్తి పరిమళాలు నింపిన 'రాగనాట్యాలయ' 20వ వేడుక!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఏటి శంకర్‌రామన్ (ఎంఐఎం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్) ,రాగనాట్యాలయ డైరెక్టర్ భరత నాట్యగురువు రాగరంజని - సంయుక్త ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు త్యాగరాయగానసభ మెయిన్ హాల్లో జరిగాయి కేంద్రీయ విద్యాలయం (ఎక్స్ అసిస్టెంట్ కమిషినర్) శంక్ రామిశెట్టి , సముద్రాల వేణుగోపాలాచారి పూర్వ కేంద్రమంత్రి అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాగనాట్యాలయ అకాడమీ బాలలు, ఇతర నాట్యగురువుల బాలలు నృత్యప్రదర్శన ఇచ్చారు. కూచిపూడి,భరతనాట్యం ,ఫోక్ డ్యాన్స్..వివిధ కళారూపాలు ప్రదర్శించారు. ఆడిటోరియలంలో 300మందికి పైగా ప్రేక్షకులు,పేరెంట్స్ సందడి చేసారు. 21ఈవెంట్ సెప్టెంబర్27న దసరా పురస్కరించుకుని త్యాగరాయగానసభలో మరో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నాట్యగురువు రాగరంజని పేర్కొన్నారు.

# ఐబిఎం ప్రపంచ ప్రవేశ పరీక్షకు రిజిస్ట్రేషన్ ప్రారంభం




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : భారతదే శం అంతటా ఎంపిక చేసిన విశ్వ విద్యాలయాల్లో మాస్టర్స్ డిగ్రీలలో ప్రవేశం కల్పించే ప్రపంచ ప్రవేశ పరీక్ష కోసం ఐబిఎం రిజిస్ట్రేషన్ లను ప్రారంభించింది. అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 5, 2025లోపు ఆన్ లైన్‌లో సమర్పించవచ్చు. ఎంసిఎ, ఎం.ఎస్సి, ఎం.బి.ఏ వంటి ఉన్నత పీజీ కోర్సుల్లో చేరదలచిన అభ్యర్థులు ఈ పరీక్ష రాయ వచ్చు. పరిశ్రమ అవసరాలకు అను గుణంగా రూపొందించిన ఈ కార్యక్రమం ఐబిఎం "క్వాడ్ టూ డెవలప్" పాఠ్యాం శాలతో అనుసంధానం చేయబడింది. ఇది విశ్వవిద్యాలయాలతో కలసి విద్యార్థులకు విద్యా అధ్యయనాలు మరియు పరిశ్రమ అనుభవాల మధ్య అంతరాన్ని తగ్గించే విధంగా అమలు అవుతుంది. ఈ కార్యక్రమంలో చేరిన విద్యార్థులు ఎన్.ఎ.ఏ.సి ఎ ప్లస్ విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీ, ప్రపం చవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐబిఎం డిజిటల్ గుర్తింపు పతకాలు, అదనపు ప్రత్యేక నైపుణ్య ధృవపత్రాలు పొందుతారు. చదువుతో పాటు సంపాదించే అవకాశాన్ని కల్పించడం దీని ప్రత్యేకత. విద్యార్థులు ఐబిఎం నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యక్ష ప్రాజెక్టులు, ఆవిష్కరణ ప్రయోగశాలలు, తీవ్ర శిక్షణ శిబిరాలు, ఆన్‌లైన్ సదస్సులు వంటి అవకాశాలను పొందుతారు. కోర్సు పూర్తయ్యే సరికి ఐబిఎం పరిశ్రమ నెట్‌వర్క్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.ఐబిఎం తెలిపిన ప్రకారం, ఈ పరీక్ష ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పించి, విద్యార్థుల విద్యా ప్రతిభతో పాటు వాస్తవ సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. సాంకేతిక, వ్యాపార రంగాల్లో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడం దీని ప్రధాన లక్ష్యం. రిజిస్ట్రేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 5, 2025లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## గచ్చిబౌలి లీడ్ క్యాప్ భూ ఆక్రమణలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గచ్చిబౌలి భూ ఆక్రమణలపై సర్వ శక్తులు ఒడ్డించి పోరాటం చేసి,భూములను సాధించుకుంటామని పద్మశ్రీ అవార్డు గ్రహీత,ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలోన రాంరెడ్డి డిస్టెన్స్ ఏద్యుకేషన కాన్ఫరెన్స్ హాల్‌లో లీడ్ క్యాప్ భూముల ఆక్రమణలపై సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ చర్మకారుల సంఘాల జెఏసి చైర్మన్ డా. ఆరెపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ చర్మకారుల సంఘాల జెఏసి కన్వీనర్ మొలుగు రాజు నిర్వహంలోచారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర లేదర్ వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థపక అధ్యక్షులు ,తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఏస్సీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ,మాదిగ మేధావుల ఫోరం నాయకులు పి. వీరస్వామి, సాయిబాబా,బెజ్జంకి రాంబాబు,ఓ.యు.స్కాలర్ జాన్ దర్శణం,కల్వాల శంకర్,మంచిర్యాల,సతీష్ గుమ్మడి,బైగల్ల ఓం ప్రకాష్, శంషాబాద్‌కు చెందిన మాన్ కార్ శివ భయ్య,సల్లా సతీష్,,అత్తాపూర్ రమేష్,కీశోర్ సార్, కానుకూర్తి స్వామిలతోపాటు ఇతర జిల్లాల చర్మకార ఆర్టీజన్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని,ప్రజలనుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక పాల్గొనాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 185 దరఖాస్తులు అందినట్లు, వాట్సాప్ ప్రజావాణి ద్వారా జిల్లాకు సంబంధించి 82 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవాన్ పలాని,డి.ఆర్.ఓ. వెంకటాచారితోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల సంక్షేమంకోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బహుజనుల సంక్షేమంకోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌అని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని,డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాధికారంకోసం ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌అని,కుల,మత వర్ణ విభేధాలు లేని సమాజంకోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని ఆమె గుర్తు చేశారు. సామాజీక న్యాయంకోసం, దోపిడి వ్యవస్థ నిర్మూలనకోసం,బహుజన ప్రజలకోసం అహర్నిశలు కృషి చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను చులకనగా చుస్తే ఊరుకోం

- కార్మికులు నిర్మాతలు బాగుండాలని కోరుకుంటాం
- కార్మికులను చిన్న చూపు చూసే నిర్మాతలకు హెచ్చరిక
- కార్మికులను చులకనగా చుస్తే ఊరుకోం
- మంత్రి  కార్మికుల కష్టాలు తెలిసిన వారు.. మాకు న్యాయం చేస్తామన్నారు
- తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి..అంతర్జాతీయ స్థాయిలో సినిమా రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారు
- తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గత 18 రోజులుగా సినీ కార్మికులు వేతనాల పెంపు కోసం చేస్తున్న నిరసన తారాస్థాయికి చేరింది. మంగళవారం జూబ్లీహిల్స్ లో సినీ కార్మికులు స్వచ్ఛందగా వేలాదిగా ఒక్క దగ్గరకు చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని సినీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సోమవారం సయింతరం మూడు గంటలపాటు మెగాస్టార్ చిరంజీవితో చర్చలు జరిపామని, ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్తెలియజేసారు. మాకు న్యాయం చేస్తే సడలింపులకు ఒకే అని చెప్పామని, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చిరంజీవి హామీ ఇచ్చారు" అనిల్ అన్నారు. ముందుగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తమ్మారెడ్డి భరద్వాజ, నట్టి కుమార్, చదలవాడ శ్రీనివాసరావుతో పాటు ఫెడరేషన్ లీడర్లు, యూనియన్ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని మాట్లాడుతూ 40 వేల మంది కార్మికులం ప్రభుత్వానికి అండగా ఉంటామని, తమ సమస్యలు పరిష్కరించాలని, కార్మికులను చిన్నచూపు చూసే నిర్మాతలకు హెచ్చరిక ఇవ్వకతప్పదన్నారు. మాకు నైపుణ్యం లేదని అనడం తగదని, ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా వెళ్ళడానికి కార్మికులే కారణం" అని ఫెడరేషన్ స్పష్టం చేసింది.

వేతనాల పెంపు విషయంలో

మూడు నెలల క్రితమే వేతనాల పెంపు కోరామని, కానీ నిర్మాతలు లేబర్ కమిషనర్ వద్దకు వెళ్లారని తెలిపారు. మొదట 5% పెంపు చేస్తామని చెబుతూ నాలుగు నిబంధనలు పెట్టారని అన్నారు. డాన్సర్స్, ఫైటర్స్ రేషియో రద్దు, ఆదివారం డబుల్ పేమెంట్ రద్దు, ఉదయం 9 నుండి రాత్రి 9 గంటల పని సమయం విధించాలని సూచించారని తెలిపారు. పది రోజులు షూటింగ్స్ లేకుంటే కార్మికులే వచ్చేస్తారు అని నిర్మాతలు కించపరిచారు. కానీ మేము సాఫ్ట్వేర్ ఉద్యోగులు కాదు, కష్టజీవులం. 12 గంటల కాల్షీట్లో కార్మికులు 16 గంటలు పనిచేస్తున్నారు. అందుకే డబుల్ కాల్షీట్ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం" అని అనిల్ కుమార్ పేర్కొన్నారు.

ప్రభుత్వం పాత్రపై

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశం నిర్వహించి కార్మికుల సమస్యలు విన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సినిమా రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు. కాబట్టి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నాం" అని ఫెడరేషన్ నాయకులు తెలిపారు.

చిన్న సినిమాలకు పూర్తి సహకారం

"చిన్న సినిమాలకు, చిన్న నిర్మాతలకు మేము అండగా ఉంటాం. సమావేశాలు జరిపి ఇబ్బందులు లేకుండా సహకరిస్తాం" అని ఫెడరేషన్ హామీ ఇచ్చింది.

# ఎడతెరిపిలేని వర్షానికి మధురానగర్‌లో ఒరిగిపోయిన వృక్షం

- వాహనాలపై పడకుండా తొలగించిన డీఆర్ఎఫ్ సిబ్బంది
- దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించిన కాలనీ సంక్షేమ సమితి నేతలు





వెంగళరావునగర్, మేజర్న్యూస్: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో సోమవారం రాత్రి ఓ వృక్షం ఓ పక్కకు పడిపోయింది. కాలనీలోని డి-బ్లాక్ పార్కు (డి-57) వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. కాగా ఒరిగిపోయిన ఆ పెద్ద చెట్టు కాస్తా నేరుగా విద్యుత్ తీగలపై పడి ఉండి పోయింది. దీంతో విషయం తెలుసుకున్న కాలనీ సంక్షేమ సమితి వారు డీఆర్ఎఫ్ మాన్సూన్ టీం కు సమాచారం అందించారు. దాంతో వారు యుద్ధ ప్రాతిపదికన వచ్చి ఒరిగిపోయిన వృక్షాన్ని విద్యుత్ తీగలపై నుండి జాగ్రత్తగా కట్ చేసి తొలగించారు. అంతేగాక చెట్టు కింద ఉన్న వాహనాలపై కొమ్మలు పడకుండా తాళ్ల సాయంతో తొలగించారు. ఈ సహాయక చర్యల్లో మధురానగర్ సంక్షేమ సమితి సిబ్బంది కూడా పాలు పంచుకున్నారు.

చెట్టు తొలగింపు పనులను మధురానగర్ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, డీఆర్ఎఫ్ అధికారులు పర్యవేక్షించారు. సంక్షేమ సమితి వారి సేవల పట్ల ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులు : ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి



మాదాపూర్,మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడిని పూజించాలని తనికెళ్ళ భరణి కోరారు. మంగళవారం మై హోమ్ బుజ్ లో రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థ 92.7 బిగ్ ఎఫ్ఎం సహకారంతో నిర్వహించిన గ్రీన్ గణేశ %-% 18వ ఎడిషన్,'ఆక్రి %-% యాప్ ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి,నటి మధు శాలిని హాజరయ్యారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని ఆయన సూచించారు. వినాయక చవితి పండుగ పర్యావరణ హితంగా జరుపుకోవాలని, మట్టి వినాయకుడిని పూజించాలని తనికెళ్ళ భరణి కోరారు గ్రీన్ గణేశ కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం 15,000 విత్తన గణేశవిగ్రహాలు ప్రజలకు పంపిణీ చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. సహజ బంకమట్టి, విత్తనాలతో తయారైన ఈ విగ్రహాలు ఇంట్లో కుండీల్లో నిమజ్జనం చేసి, నీటిని కాలుష్యం చేయకుండా మొక్కలు పెంచుకోవచ్చు అన్నారు.అంతెకాకుండ ఆక్రి యాప్ ద్వారా పౌరులు తమ ఇళ్లలో వాడిన వస్తువులు, పునర్వినియోగ పదార్థాలను సులభంగా సేకరించి రీసైకిల్ చేసుకునే అవకాశం ఉంటుందని రీ సస్టైనబిలిటీ నిర్వాహకులు మసూద్ తెలిపారు.

# ఇండియన్ ఆయిల్, ఎయిర్ ఇండియా ఒప్పందం




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎయిర్ ఇండియా సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ సరఫరా కోసం అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇది భారతీయ విమానయాన రంగం హరిత భవిష్యత్తు వైపు అడుగులు వేయడంలో ఒక ప్రధాన అడుగుగా చెప్పవచ్చు. ఈ ఒప్పందం ద్వారా రెండు సంస్థలు తక్కువ కార్బన్ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రపంచ డీకార్బనైజేషన్ లక్ష్యాలకు తోడ్పడటం, మరింత సస్టైనబుల్ విమాన రవాణా వ్యవస్థల దిశగా సహకరించడం చేయనున్నాయి. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఏవియేషన్) శైలేష్ ధర్, ఎయిర్ ఇండియా గ్రూప్ హెడ్ గవర్నెన్స్, రెగ్యులేటరీ, కంప్లయెన్స్ కార్పొరేట్ అఫైర్స్ పీ బాలాజీ సంతకం చేశారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ ఆయిల్ చైర్మన్ ఏఎస్ సాహ్నే, ఎయిర్ ఇండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ చైర్మన్ ఏఎస్. సాహ్నే మాట్లాడుతూ ఎయిర్ ఇండియాతో ఈ ఎంఓయూ సంతకం చేయడం, భారతదేశం సస్టైనబుల్ ఏవియేషన్ వైపు మార్పులో ఒక వ్యూహాత్మక ముందడుగు అన్నారు. మా పానిపట్ రిఫైనరీలో %xూజజ-జూ=ూxూ% సర్టిఫికేట్ పొందిన ఎస్ఏఎఫ్ తో, ఇండియన్ ఆయిల్ విమానయాన రంగంలో డీకార్బనైజేషన్‌కు దోహదం చేసే సస్టైనబుల్ ఇంధన పరిష్కారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. దేశ ప్రగతిని ప్రపంచ వాతావరణ లక్ష్యాలతో సమన్వయం చేస్తూ, ఈ భాగస్వామ్యం పరిశ్రమకు ఒక కొత్త ప్రమాణాన్ని సృష్టిస్తుందని అన్నారు.

# మియాపూర్‌లో చైన్ స్నాచర్ అరెస్ట్ - మంగళ సూత్రం స్వాధీనం





మియాపూర్,మేజర్ న్యూస్ : గత నెల జూలై 4 న మియాపూర్ ప్రాంతంలో చైన్ స్నాచింగ్ నాగార్జున ఎన్‌క్లేవ్ వద్ద లోకి రెడ్డి బాలాకుమారి మెడలో ఉన్న మంగళసూత్రం లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు.దీంతో కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు నిందితుడిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.నెల రోజులపాటు గాలించి పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. అతను (20 సంవత్సరాలు), ఉత్తరప్రదేశ్‌కు బ్రిజేష్ చౌహాన్ అని గుర్తించారు.హైదరాబాద్‌లో పెయింటర్‌గా పని చేస్తూ చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు పోలీసులు అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మంజూరు గురించి రాష్ట్ర ఫైనాన్స్ డిప్యూటీ సెక్రెటరి గుణవంత్‌రావును కలిసిన కొండూరు గంగాధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జి. సుమిత్‌తోకల్సి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఫైనాన్స్ డిప్యూటీ సెక్రెటరి గుణవంత్‌రావును మర్యాద పూర్వకంగాకల్సి నాల్గవ తరగతి ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసేవిధంగా తగిన సహకారం అందించాలంటూ ప్రత్యేకంగా వినతిపత్రంను అందజేసి విన్నవించారు. అందుకు ఫైనాన్స్ డిప్యూటీ సెక్రెటరి గుణవంత్‌రావు స్పందించి, పెండింగ్ బిల్లుల మంజూరు విషయంలో తనవంతుకు పూర్తి సహకారం అందజేస్తానని వారికి తగిన హామీ ఇవ్వడంతో,సంఘం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.